నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
మంగళవారం | జులై 02, 2024 | www.navatelangana.com


## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**నవతెలంగాణ-తాడ్వాయి**

మండల వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శుక్రవారం 'డాక్టర్స్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి రంజిత్‌ను వైద్య సిబ్బంది శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. వైద్యులు డాక్టర్ రంజిత్, హెచ్ఇవో సమ్మయ్య మాట్లాడారు. అనంతరం అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో విశేష కృషి చేసిన వైద్య సిబ్బందిని వైద్యాధికారి సన్మానించారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్య సేవలను అందించిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సమ్మయ్య, ఫార్మసిస్ట్ శివరంజని, ఏఎన్ఎంలు రాజేశ్వరి, గంగా, పుష్ప, చంద్రకళ, ఎల్లారమ్మ నవలోక, హెల్త్ అసిస్టెంట్లు అనిల్, ముత్తయ్య, ల్యాబ్ టెక్నీషియన్ కుర్సం శ్రీధర్ పాల్గొన్నారు.



## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

డాక్టర్స్ డే సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ పోరిక చంద్రకాంత్‌కు పలువురు శుభా కాంక్షలు తెలిపి సన్మానించారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో డాక్టర్స్ డేను పురస్క రించుకొని సూర్య క్లినిక్ నిర్వాహకులు బత్తుల సునీల్, సుజాత డయాగ్నస్టిక్ ల్యాబ్ నిర్వాహకులు కొండి భార్గవ్, ఫస్ట్ ఎయిడ్ పర్సన్ వెంకన్న డాక్టర్ చంద్రకాంత్‌ను పూల బోకే, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవలందిస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. భవిష్యత్తులో డాక్టర్ చంద్రకాంత్ మెరుగైన వైద్యాన్ని ప్రజలకు అందిస్తూ ప్రజా అభిమానాన్ని చురగొంటూ ఉన్నతంగా ఎదగాలని అభినందనలు తెలిపారు.




# హస్తం వైపు..బీఆర్ఎస్ ఎమ్మెల్సీల చూపు

### సర్వత్రా చర్చనీయాంశం

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం బలంగా జరుగుతుంది. ఈ నెల 28న సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటనలో భాగంగా సమీక్షా సమావేశం జరుగుతున్న సందర్భంలోనే గతంలో కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలం పని చేసి బీఆర్ఎస్‌లో చేరిన ఆ ఇద్దరు ఎమ్మెల్సీలతో సీఎం సలహాదారుడు వేంనరేందర్‌రెడ్డితో చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శాసనమండలిలో బీఆర్ఎస్‌ను ఖాళీ చేయడానికి కాంగ్రెస్ పెద్దలు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి వరంగల్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో కలుపుకోవడానికి రంగం సిద్ధమైంది. సీఎం పర్యటనలో ఇద్దరు ఎమ్మెల్సీలు, ఇద్దరు ఎమ్మెల్యేలు గైర్హాజర్ కావడం గమనార్హం. ఇందులో కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరు కాకపోవడం కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది.**

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరడానికి రంగం సిద్ధమైనట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో నలుగురు ఎమ్మెల్సీలున్నారు. సీనియర్ నేతలు సిరికొండ మధుసూదనాచారి, బస్వరాజ్ సారయ్య, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్సీలుగా వ్యవహరిస్తున్నారు. ఇందులో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. ఎమ్మెల్సీ సారయ్య కాంగ్రెస్ పార్టీలోనే ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాకుండా మంత్రిగా పని చేశారు. సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి శిష్యుడిగా 'బస్వరాజ్'కు పేరుంది. 'రామసహాయం'తో ఎమ్మెల్సీకి ఇప్పటికీ సత్సంబంధాలున్నాయి. పార్లమెంటు ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రామసహాయం సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామిరెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చిన సందర్భంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య స్వయంగా 'రామసహాయం' ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి వచ్చారు. ఇదిలావుంటే శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్‌కు కాంగ్రెస్ బడా నేతలతో సత్సంబంధాలున్నాయి. దీంతో కాంగ్రెస్ పెద్దలు ఈ ఇద్దరు ఎమ్మెల్సీపై ఫోకస్ పెట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈనెల 28న వరంగల్‌లో సీఎం పర్యటనలో భాగంగా వీరిద్దరూ సమీక్షా సమావేశానికి హాజరు కావడం గమనార్హం. ఈ క్రమంలోనే సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి వీరితో మంతనాలు జరపడం గమనార్హం. దీంతో ఈ ఇద్దరు ఎమ్మెల్సీలు త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారనే చర్చ సర్వత్రా సాగుతుంది.



**ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల డుమ్మా..**

బీఆర్ఎస్‌కు చెందిన మరో ఇద్దరు ఎమ్మెల్సీలు సీఎం నిర్వహించిన సమీక్షా సమావేశానికి గైర్హాజరయ్యారు. బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు సీఎం సమీక్షా సమావేశానికి హాజరు కాలేదు. బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్సీలు హాజరు కావడం, మరో ఇద్దరు హాజరు కాకపోవడం చర్చకు దారితీసింది. ఇదే క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సైతం శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యను నగర అభివృద్ధిపై సలహాలు ఇవ్వాల్సిందిగా కోరడం గమనార్హం.

**మరో ఇద్దరు ఎమ్మెల్యేల గైర్హాజర్**

సీఎం సమీక్షా సమావేశానికి మరో ఇద్దరు ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. ఇందులో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, బీఆర్ఎస్‌కు చెందిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరు కాలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, సీఎం రేవంత్‌రెడ్డి మధ్య విభేధాలున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలోనే 'దొంతి' సీఎం పర్యటనలో పాల్గొనలేదని తెలుస్తుంది. బీఆర్ఎస్‌కు చెందిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైతం సీఎం సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం.

**వ్యూహాత్మక అడుగులు**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ పెద్దలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. తొలుత బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాత్రమే కాంగ్రెస్‌లో తిరిగి చేరుతారని భావించినా, పరిణామాలను పరిశీలిస్తుంటే శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్‌ను సైతం కాంగ్రెస్‌లో చేర్చుకునే పరిస్థితి కనపడుతుంది. ఏదేమైనా త్వరలోనే ఇద్దరు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరడానికి రంగం సిద్ధమైంది.



## వర్షాల వల్ల ఇల్లు నేలమట్టం

**-స్వల్ప గాయాలతో బయటపడిన కుటుంబీకులు**
**-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**

**నవతెలంగాణ-ఖానాపురం**

మండలంలో కురుస్తున్న వర్షాలకు పెంకుటిల్లు నేలమట్టమైన సంఘటన మండలంలోని బుధరావుపేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం.. బత్తిని శ్రీను తన కుటుంబంతో పెంకుటిల్లులో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వారం రోజులుగా మండలంలో కురిసిన వర్షాల కారణంగా పెంకుటిల్లు నీలమట్టమయింది. రాత్రిపూట ప్రమాదం చోటు చేసుకోవడంతో ఇంట్లో నిద్రిస్తున్న భార్యాభర్తలు, పిల్లలకు పెను ప్రమాదం తప్పి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. బాధితుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడని, రోజువారి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని, ఉన్న ఇల్లు నేలమట్టం కావడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాడని తెలిపారు. ప్రభుత్వం స్పందించి బాధితునికి అండగా నిలబడి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



## రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

**నవతెలంగాణ-మంగపేట**


ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జాగటి చిన్నా డిమాండ్ చేశారు.. సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం వినోద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జాగటి చిన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒకటైనా రేషన్ కార్డుల మంజూరు విషయంలో తీవ్ర జాప్యం చేస్తుందని ఆవేదన చేశారు. రేషన్ కార్డు లేని కారణంగా రాష్ట్రంలో చాలా మంది నిరు పేదలు ఉమ్మడి కుటుంబాల్లో ఉంటూ ఎలాంటి సంక్షేమ పథకాలకు అర్హులు కాలేకపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట లక్షల కొద్ది అప్లికేషన్లు సేకరించి వాటిపై, సర్వే చేస్తామని చెప్పి ఇప్పటి వరకు కార్యాచరణ రూపొందించకపోవడం బాధాకరమన్నారు. 8ఏండ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడం వలన గత ప్రభుత్వంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు, కార్పొరేషన్ రుణాలకు అనేక మంది నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రేషన్ కార్డులతో పాటు ఇండ్లు లేని పేదవారికి ఇంటి స్థలం ఇల్లు మంజూరు చేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి రాజు, ఎల్ రమేష్, మాణిక్యం, ఏ సుమన్, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్‌పామ్ తోటల క్షేత్ర స్థాయి సందర్శన

**నవతెలంగాణ-పర్వతగిరి**

రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, నెక్కొండ మండలాలకు చెందిన రైతులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట, అశ్వారావుపేటలలో గల ఆయిల్‌పామ్ తోటలలో సందర్శనలో భాగంగా తీసుకెళ్లినట్లు ఉద్యానవన వర్ధన్నపేట అధికారి సుష్మిత తెలిపారు.ఈ సందర్శనలో భాగంగా రైతులు ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీని కూడా సందర్శించారు. కార్యక్రమాల్లో బాగంగా రైతులకు ఆయిల్‌పామ్ సాగు, ప్రొసెసింగ్ గురించి కూడా వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఆర్ శ్రీనివాస్‌రావు, రామ్‌చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ కంపెనీ జి.ఎం సతీష్ డివిజన్ ఉద్యాన అధికారి సుస్మిత, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్లు దేవరాజు, రిషి, ప్రణయ్ అఖిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సమాచారమిస్తే నగదు బహుమతి

**మావోయిస్టుల పోస్టర్లు ఆవిష్కరణ**

**నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)**

ఏజెన్సీ గ్రామీణ అటవీ ప్రాంతాల్లో ప్రజలు అజ్ఞాత మావోయిస్టులకు సహకరించొద్దని మావోయిస్టుల వివరాలతో వాల్ పోస్టర్లు, కరపత్రాలను మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో, ప్రధాన కూడలిలో స్థానిక సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై ఎస్కే తాజుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్ పోస్టర్లో ఉన్న వారి గురించి సమాచారం తెలిస్తే పోలీసు వారికి నేరుగా గానీ, ఫోన్ ద్వారా గానీ సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల సమాచారం తెలిపిన వారికి నగదు బహుమతి అందిస్తామని స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఫోన్ నెంబర్.8712670100 ములుగు ఎస్పీ. శబరీష్.8712670104 ఏటూరు నాగారం ఏఎస్పీ.8712670113 సిఐ అనుముల శ్రీనివాస్. 8712670090. ఎస్సై ఎస్ కే తాజుద్దీన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ .సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**సీపీ అంబర్ కిషోర్ ఝా**

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు. సోమవారం పోలీసు కమిషనరేట్‌లో మీడియా ప్రతినిధులకు ఏర్పాటు చేసిన నూతన చట్టాల అవగాహన సదస్సులో పోలీసు కమిషనర్ మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బీఎస్ఏ) అనే నూతన చట్టాలు నేటి నుంచి అమలులోకి వచ్చాయన్నారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) చట్టం 163 ఏండ్ల క్రితం ఏర్పాటైన పాత ఐపిసిని ప్రతిష్టాపిస్తుందన్నారు.ఈ చట్టంలో గణనీయమైన మార్పులు చేశారన్నారు. లైంగిక నేరాలపై కఠిన చర్యలు తీసుకోవడం, వివాహం హామీతో ఆకర్షణను సృష్టించి కాపురం చేయని వారికి పదేండ్లపాటు జైలు శిక్ష, జరిమానా, కొత్త చట్టంలో వంచనకు సంబంధించిన అంశాలను కూడా పరిష్కరిస్తుంది. అబద్ధపు హామీలతో సహ ఉద్యోగం, పదోన్నతి లేదా వివాహానికి సంబంధించి అబద్ధపు హామీలు ఇవ్వడాన్ని దృష్టిలో ఉంచుతుందన్నారు. సంఘటిత నేరాలు ఇప్పుడు విస్తృతమైన చట్టపరమైన పర్యవేక్షణకు గురవుతాయన్నారు. కిడ్నాప్, దోపిడీ, వాహన చోరీ, దందా, భూ కబ్జా, కాంట్రాక్ట్ హత్యలు, ఆర్థిక నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మానవ, మందులు, ఆయుధాలు, అక్రమ వస్తువుల వ్యాపారం వంటి నేరాలు ఈ చట్టం పరిధిలో శిక్షించడం జరుగుతుందన్నారు. వ్యభిచారం లేదా మానవ దందా, కిడ్నాప్‌ల కోసం వ్యక్తుల లేదా సంఘటిత నేర సంఘాల సభ్యులు, వాటి తరుపున పనిచేసే వ్యక్తులు తీవ్రమైన శిక్షలు ఎదుర్కొంటారన్నారు. జాతీయ భద్రతను బెదిరించే చర్యలను భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) ఉగ్రవాద చర్యగా పరిగణిస్తుందన్నారు. భారత ఐక్యత, సమగ్రత, సార్వభౌమత లేదా ఆర్థిక భద్రతను బెదిరించేలా నిర్ణయిస్తుందన్నారు. ఒక జాతి, కులం లేదా సమాజం, లింగం, జన్మస్థలం, భాష, వ్యక్తిగత నమ్మకం లేదా ఈ తరహా కారణాల మీద ఒక సమూహం లేదా ఐదుగురు లేదా ఎక్కువ మంది వ్యక్తులు హత్య చేయడానికి చేసే చర్యలో ప్రతి ఒక్కరికి మరణ శిక్ష లేదా జీవిత ఖైదు, జరిమానా విధించడం జరుగుతుందన్నారు. భారతీయ నాగరిక సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్) 1973 నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి)ని ప్రతిష్టాపిస్తుందన్నారు. భారతీయ నాగరిక సురక్షా సంహిత చట్టం ప్రొసీజర్‌లో ముఖ్య మార్పులను పరిచయం చేస్తుందన్నారు. కనీసం ఏడు ఏండ్లు జైలు శిక్ష పడే నేరాలకు ఫోరెన్సిక్ పరిశోధనను తప్పనిసరి చేస్తుందన్నారు. బిఎన్ఎస్-ఎస్‌లో చేయబడిన ముఖ్య మార్పులలో వైద్యులు అత్యాచార బాధితులను పరీక్షించి తమ నివేదికలను 7రోజుల్లోనే దర్యాప్తు అధికారికి సమర్పించాల్సి వుంటుందన్నారు. వాదనలు పూర్తయిన 30రోజుల్లో తీర్పులను ఇవ్వాల్సి వుంటుందని నిర్దేశించడం జరిగిందన్నారు. ఇది గరిష్టంగా 60రోజులు పొడిగించవచ్చన్నారు. బాధితులు 90రోజుల్లో దర్యాప్తు పురోగతిని తెలుసుకోవాలన్నారు. సెషన్స్ కోర్టులు మొదటి వాదనలు జరిగిన 60రోజుల్లోపు ఛార్జీలను ఫ్రేమ్ చేయాలన్నారు. ఈ అవగాహన సదస్సులో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్‌రెడ్డి, సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్‌రాజు, ఇన్స్‌పెక్టర్ పుల్యాల కిషన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## 'నీతి ఆయోగ్' అంశాలను గుత్తి కోయగూడాలకు అందించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**నవతెలంగాణ-ములుగు**

నీతి ఆయోగ్ సూచించిన ఆరు అంశాలలను చిట్టచివర ఉన్న గుత్తి కోయగూడాలకు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్‌లో భాగంగా సంపూర్ణత అభియాన్ జూలై 4 నుంచి కన్నాయిగూడెం మండలంలో అమలు కోసం సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. వైద్య శాఖకు సంబంధించి ఏఎన్సీ రిజిస్ట్రేషన్స్ హైపర్ టెన్షన్ డయాబెటిస్ టెస్టులు చేయాలని పౌష్టికాహారానికి సంబంధించి గర్భిణులకు సప్లమెంటరీ న్యూట్రిషన్ అందించాలని, వ్యవసాయానికి సంబంధించి నేల పరీక్షలు చేసి సాయిల్ హెల్త్ కార్డ్ రైతులకి అందించాలన్నారు. మహిళా సంఘాలకు లోన్లు అందించాలని, సంబంధించిన అధికారులు వాటి అమలు పర్యవేక్షించి సంపూర్ణ అభియాన్ మూడు నెలల ప్రణాళికను విజయవంతం చేయాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీవో మెడికల్ ఆఫీసర్ సిడిపిఓ ఏవో డిఆర్‌డిఓ డిప్యూటీ డిఆర్డిఓ నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు





**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య**
**ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్‌కు ఘన సన్మానం**

**నవతెలంగాణ-ములుగు**

ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ డాక్టర్స్ డేను పురస్కరించుకొని సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ అప్పయ్యను కార్యాలయ సిబ్బంది అందరూ శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ అప్పయ్యచే కేక్ కట్ చేసి వైద్యులను ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో ములుగు జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన మెడికల్ ఆఫీసర్స్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ వైద్యాధికారులు, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులచే వైద్య సిబ్బందిచే సమావేశం డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లకు, డాక్టర్ అప్పయ్య చేతుల మీదుగా సన్మానం చేస్తూ శాలువాతో, షీల్డ్‌తో బహుమతి ప్రదానం చేశారు. ఇందులో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్, డాక్టర్ గౌతమ్, విశ్వ వైద్యాధికారి కొడిశాల, డాక్టర్ రంజిత్ వైద్యాధికారి కాటాపూర్, ఆర్బిఎస్ కే వైద్యాధికారి డాక్టర్ శ్రీలత, ఆర్బిఎస్ కే వైద్యాధికారి డాక్టర్ విజయ్, ఎంసిహెచ్ వైద్యాధికారి డాక్టర్ గిరి, పిడిఎంఓ డాక్టర్ లోకప్రియ, ఆర్బీఎస్కే వైద్యాధికారి డాక్టర్ నవీన్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ ఈ ఏడాది నేషనల్ డాక్టర్స్ డే యొక్క థీమ్ వైద్యం చేతిలో సంరక్షణ హృదయాలు అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వైద్యులకు భగవంతుని తర్వాత స్థానాన్ని ఇస్తారని, భగవంతుడు ప్రాణమిస్తే,ఆ ప్రాణాన్ని కాపాడేది వైద్యులని తెలియజేశారు.వైద్య వత్తి చాలా ఉన్నతమైన వత్తి అని, వీరు రోగులను సరైన విధానాలతో నిర్ధారించడానికి, చికిత్స చేయడానికి సమగ్ర జ్ఞానం, కలిగి ఉండాలని తెలిపారు. ఒక వైద్యుడు కావాలంటే ఎంతో కష్టపడి చదువు కొని,ఎన్నో కష్టాలకు ఓర్చుకొని తను సమపాధించిన జ్ఞానాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. ములుగు జిల్లా గిరిజన జిల్లా అని ఇలాంటి వారి పట్ల వైద్యులు అంకితభావంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారులు, జిల్లాలోని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారులు, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, సూపరింటెండెంట్ విజయభాస్కర్, గణేష్, సిహెచ్ఓ దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి సీపీఐ(ఎం) ఆర్థికసాయం

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండలంలోని పసర గ్రామానికి చెందిన ఎర్రవెల్లి శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి సీపీఐ(ఎం) గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించి రూ.20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆ పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి మాట్లాడుతూ శంకరయ్య మతి బాధాకరమని, ఆ కుటుంబానికి సీపీఐ(ఎం) అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు చిట్టిబాబు, రాజేష్, మల్లారెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, నాయకులు అంబాల పోషాలు, మురళి, సూర్యనారాయణ, పల్లపు రాజు, ఆదిరెడ్డి, ధర్మారెడ్డి, బ్రహ్మాచారి, కొండయ్య, ఐలయ్య, మోహన్‌రెడ్డి, బుర్ర శీను, అశోక్, గణేష్, మంచాల కవిత, సంకినేని రాజేశ్వరి, రాజేశ్వరి, శారద, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే చర్యలు

**నవతెలంగాణ-పర్వతగిరి**

ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై జి వెంకన్న హెచ్చరించారు. మండలంలోని ఏనుగల్‌లో కానిగంటి తిరుపతికి చెందిన కేకే కిరాణం షాప్‌ను సోమవారం పర్వతగిరి పోలీసులు తనిఖీ చేశారు. సదరు వ్యక్తి కిరాణాషాప్‌లో రూ.8925 విలువ గల అనార్ టొబ్యాకో ప్యాకెట్లు, ఆర్‌ఆర్ టొబ్యాకో ప్యాకెట్లు మొత్తం 595 పౌచెస్ పట్టుకొని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని వడ్లకొండలో రంగనాయకులస్వామిగుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం కీర్తిశేషులు మాచర్ల సమ్మయ్య జ్ఞాపకార్థం వారి భార్య మాచర్ల సౌందర్య పెద్ద కుమారుడు అనిల్-లావణ్య దంపతులు చిన్న కుమారుడు కార్తీక్-రచన రూ. 25,116ల విరాళం అందజేశారు.

**IN THE COURT OF THE I ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS:: AT KHAMMAM**
**D.V.C.NO.03 OF 2023**

Between:
1. Gumpula Rishitha @ Sunarikani Rishitha
2. Gumpula Ashrith
3. Gumpula Preethi
(2,3 being minors rep.by their mother (P 1) .....*Petitioners*

AND

1. Gumpula Prabhakar
2. Gumpula Laxmi
3. Baguthu Jyothi
4. Sodhari Kumari
5. Sodhari Ramaiah

.....*Respondents*

**NOTICE**

Respondents No.2,4 and 5
**R2** Gumpula Laxmi, W/o: late Sammaiah, Age: 65Yrs, Occ: House-hold, Chandrupatla Village, Wazeedu Mandal of Mulugu District, Telangana.
**R4** Sodhari Kumari, W/o: Ramaiah, Age: 33Yrs, Occ: Household, Roheer (Royyuru) Village, Eturunagaram Mandal of Mulugu District, Telangana
**R5** Sodhari Ramaiah, S/o: Mallaiah, Age: 41Yrs, Occ: Agriculture, Roheer (Royyuru) Village, Eturunagaram Mandal of Mulugu District, Telangana

Take notice that the above named petitioners filed the Domestic Violence case U/S 12 of protection of women from Domestic Violence Act.2005 against the Respondents. No.1 to 5 before the above mentioned Hon'ble Court. But You 2, 4, 5 are directed to attend the above said court without fail on 06-08-2024 at 10.30 AM personally or through your advocate. Otherswise in your absence the Hon'ble Court will be passed appropriate orders against You No. 2, 4, 5

**// BY ORDER OF THE HONBLE COURT //**

**R. NARAYANA SWAMY**
**CH. MALLIKARJUN RAO**
Advocates-Khammam
Cell : 9441202160

**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: WARANGAL**
**A.R.B.NO: 294/2024**

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Jangaon Branch, ...Disputant

AND

**Vadlakonda Ramesh Kumar & Others** ...Opponents

**OP.No: 03.** Meda Kranthi Kumar, S/o: Yadagiri, Age: 35 Years, Occu: Police Constable, Employee code; 2156831, O/o. Police Station, Jangaon, R/o. H.No. 4-98. Neermalla, Devarappula, Dist. Jangaon.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **12-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**Sd/-**
**Chit Arbitrator**
**Deputy Registrar Of Chits**
**Warangal.**

# పచ్చని మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యం : ఎంపీపీ సునీతరాజు

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

పచ్చని మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని ఎంపీపీ కేతపాక సునితరాజు అన్నారు. మండల కేంద్రంలోని సంస్కృతివిహార్ టీటీడీసీ, మండల ప్రజాపరిషత్ కార్యాలయం అవరణలో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అధ్వర్యంలో 75వ వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేతపాక సునీత రాజు, జెడ్పీటీసీ రేణికుంట్ల సునీత ప్రసాద్‌లు ముఖ్య అతిథిలుగా హాజరై మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణ సమతుల్యత కోల్పోవడం వల్లే ప్రపంచంలో అనేక రుగ్మతలుఏర్పడి మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు తమవంతు బాధ్యతగా ఇంటి ఆవరణలో పెరటితోటల్లో, గ్రామాల్లోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలనుపెంచి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, ఎంపీవో రవిబాబు, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ సునీల్, ఏపీవో విజయలక్ష్మి, ఏపీఎం అకుతోట ప్రభాకర్, ఎంపీటీసీలు, మండల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**శాయంపేట :** మొక్కలతోనే మానవాళికి మనుగడ లభిస్తుందని పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ అన్నారు. శాయంపేట జీపీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నర్సరీలో పెంచిన మొక్కలను జీపి ట్రాక్టర్ ద్వారా గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆరు మొక్కలు నాటడమే కాక వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సదయ్య, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

**ఎల్కతుర్తి :** జిలుగుల జగన్నాధపూర్ గ్రామాల్లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ప్రత్యేక అధికారిని, వెటర్నరీ డాక్టర్ దీపిక, పంచాయతీ కార్యదర్శులు. ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ఇంటికి ఆరు మొక్కలు నాటుకోని వాటిని సరిగా కాపాడాలన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

**నవతెలంగాణ-సుబేదారి**



సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జిల్లా అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను పరిశీలించిన కలెక్టర్ ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి 165 ఫిర్యాదులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, వెంకట్‌రెడ్డి, ఆర్డీవోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మైలారం గుట్టల్లో మొరం తవ్వకాలు నిలిపివేయాలి

**నవతెలంగాణ-శాయంపేట**



మండలంలోని మైలారం గ్రామశివారులోని ప్రభుత్వ గుట్టలపై ఎలాంటి అనుమతి లేకుండానే ఇష్టరాజ్యంగా మొరం తవ్వకాలు చేపడుతు న్నారని వెంటనే నిలిపివేసేలా అధికారులు చర్యలు తీసుకో వాలని గ్రామ మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు పనులకు, ఇంటి నిర్మాణాలకు మొరం దొరకకపోవడంతో, అధికార పార్టీకి చెందిన నాయకులు అధికారుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే గత కొన్నిరోజులుగా 200 మిషన్‌తో గుట్టలపై అక్రమ తవ్వకాలు చేపడుతూ ట్రిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మొరాన్ని తరలిస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. గుట్టపై లోతుగా గుంతలు చేస్తూ మొరంతరలిస్తుండడంతో పశువుల కాపర్లు ప్రమాదాల బారినపడే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూడా మామూళ్ల మత్తులో ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని మండిపడ్డారు.

ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు మొరం తవ్వకాలను అడ్డుకొని, గుట్టపై తవ్విన తవ్వకాలపై కొలతలు తీసి, తవ్వకాలు చేపట్టిన దళారుల నుండి జరిమానా వసూలు చేయాలని డిమాండ్ చేశారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఈస్ట్ జోన్ డీసీపీ

**నవతెలంగాణ-దామెర**



దామెర పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఈస్ట్ జోన్ డిసిపి పి.రవీందర్ సందర్శించి స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బంది బాగోగుల గురించి మాట్లాడారు. నూతనంగా అమలవుతున్న మూడుచట్టాల గురించి సిబ్బందికి వివరించారు. స్టేషన్‌కువచ్చే ఫిర్యాదుదారులతో ఎలా పోలీసులు మాట్లాడుతున్నారనే విషయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై కొంక అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ కుటుంబానికి చెక్కు పంపిణీ

**నవతెలంగాణ-కమలాపూర్**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫొటో గ్రాఫర్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కుటుంబ భరోసా స్కీం ద్వారా రూ.1.70 లక్షలు సోమవారం అందజేశారు. మండలంలోని ఫొటోగ్రాఫర్ పత్తిపాక శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం తలపెట్టిన కుటుంబ భరోసా స్కీమ్ ద్వారా రూ.1.70లక్షల చెక్కును ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ క్యాషియర్‌సత్యం, కమలాపూర్ మండల అధ్యక్షులు విడపు ప్రతాప్ మతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు దయాకర్, కనుకుంట్ల సతీష్, కమలాపూర్ ఫోటోగ్రాఫర్స్ సిందె ఆనందరావు, దాసరిరమేష్, కొలిపాక రాజేందర్, నర్సింగారావు, కర్ణాకర్, జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి వృద్ధుడి ఆత్మహత్య

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

పురుగుల మందుతాగి వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎల్కతుర్తి మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. ఎల్కతుర్తికి చెందిన దాసరి వెంకట్‌నారాయణ(70) అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగులమందు మందుతాగాడు. కుటుంబ సభ్యులు గమనించే సరికి చనిపోయిఉన్నాడు. మృతుని కుమారుడు బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని వల్భాపూర్‌లో సోమవారం చోటుచేసుకుంది. వల్భాపూర్‌కుచెందిన ఎర్రబెల్లి రవీందర్‌రావు పొలంపక్కనే విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ కు ఏర్పాటు చేసిన ఎర్త్‌ఫెయిల్ అయింది. మేతకు వెళ్లిన రూ.90వేల విలువైన గేదె కరెంట్ షాక్ తో మృతి చెందింది. ఆదివారం శ్రీనివాసరావు అనే రైతుకు షాక్ రావడంతో విషయాన్ని ట్రాన్స్ కో సిబ్బంది కి తెలిపినా వారు తగు చర్యలు తీసుకోక పోవడం వల్లే గేదె మృతిచెందినట్లు బాధిత రైతు ఎర్రబెల్లి రవీందర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు ఎన్‌హెచ్ బృందానికి లైన్ క్లియరెన్స్

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

మండలంలోని ఎల్లాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నేషనల్ హైవే రోడ్డు పనుల జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ పనుల నిర్వహణకు లైన్ క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని మండల విద్యుత్ అధికారి మౌనిక తెలిపారు. ఇందుకోసం ఎల్లాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి 11కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్ ఉదయం 8 నుండి 11 వరకు మూడు గంటల పాటు అలాగే 11కేవి ఎల్లాపూర్ ఏజీఎల్ ఫీడర్, 11కేవిఎల్లాపూర్‌టౌన్ ఫీడర్ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు నాలుగు గంటల వరకు లైన్‌క్లియరెన్స్ ప్రకటించినట్లు ఆమె తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీతంపేట, ఎల్లపూర్, ఎస్సార్ కళాశాల, మాంటిస్సోరి పాఠశాల, ఆర్బిట్ పాఠశాల సమీప ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

# చికెన్ వ్యర్థాల దుర్గంధంతో విద్యార్థుల ఇబ్బందులు



- దుర్వాసనతో చదువులు కొనసాగేదెట్ల
- ప్రభుత్వ పాఠశాల సమీపంలోనే పడేస్తున్న వ్యర్థాలు
- సమస్యను విన్నవించినా పట్టించుకోని అధికారులు
- వినియోగంలోకి రాని డంపింగ్‌యార్డు

**నవతెలంగాణ-శాయంపేట**

చికెన్ సెంటర్లలో మిగిలిన వ్యర్థాలను యజమానులు ప్రభుత్వ బాలికల పాఠశాల సమీపంలోని నల్లకుంట చెరువుశిఖంలో పడవేస్తుండడంతో వాటి నుండి వెలువడే దుర్వాసనకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చదువు మీద ధ్యాస కనబరచడం లేదని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలో చికెన్‌సెంటర్‌ల యజమానులు షాపుల్లో మిగిలిన వ్యర్థా లను బకెట్లు, టబ్బులు, మినీ డ్రమ్ముల ద్వారా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలోని గుట్టలవద్ద, నల్లకుంట చెరువు శిఖంలో పడవేస్తున్నారు. దీని నుండి వెలువడే దుర్వాసనకు పాఠశాల విద్యార్థులు భరించలేకపోతున్నారు. ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 65 మంది, ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. చికెన్ వ్యర్థాలతో వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నామని వ్యర్థాలను విచ్చలవిడిగా వేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్సై సిహెచ్.ప్రమోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు హెచ్‌ఎం శ్రీలత తెలిపారు. పాఠశాల సమీపంలోని కాలనీవాసులు చికెన్‌వ్యర్థాలను, గ్రామంలో సేకరించిన చెత్తను చెరువు శిఖంలో పడవేయవద్దని అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చికెన్ సెంటర్ల యజమానులు పడవేసే చికెన్ వ్యర్థాలతో కుక్కలబెడద ఎక్కువైనట్లు చెబుతున్నారు.

### వర్షాకాలంలో వ్యాధులు ప్రభలే అవకాశాలు మెండు

చికెన్‌సెంటర్ల యజమాన్యం చికెన్ వ్యర్థాలను నల్లకుంట శిఖంలో పడవేస్తుండడం, గ్రామంలోని ప్రతిఇంటి నుండి సేకరించిన తడి, పొడి చెత్తను నల్లకుంట చెరువుశిఖంలో డంపింగ్ చేస్తుండడంతో వర్షాకాలంలో దోమలు, ఈగలు, క్రిమికీటకాలతో సమీప కాలనీవాసులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అనారోగ్యాల బారినపడే అవకాశం ఉందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

### వినియోగంలోకి రాని డంపింగ్ యార్డు

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి సేకరించిన తడి, పొడి చెత్తను వేరుచేసి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుల్లో నిలువ చేసి వాటి నుండి ఎరువులు తయారు చేసి రైతులకు అందజేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, శాయంపేట గ్రామంలో మచ్చర్లయ్య గుట్ట సమీపంలో నిర్మించిన డంపింగ్ యార్డ్ ఇప్పటివరకు వినియోగంలోకి రావడం లేదు. గ్రామంలో ట్రాక్టర్ ద్వారా సేకరించిన చెత్తను నల్లకుంట చెరువు శిఖంలోనే డంపింగ్ చేస్తున్నారు. ఆ ప్రదేశం నుండి వచ్చే దుర్వాసనతో సమీప కాలనీవాసులు అటు వైపుకు వెళ్లాలంటే భయాందోళనలకు గురవుతున్నారు.

### దుర్వాసన నుండి కాపాడాలి : శ్రీలత, హెచ్‌ఎం



ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల సమీపంలోని గుట్టల వద్ద చికెన్ సెంటర్‌ల యజమాన్యం చికెన్ వ్యర్థాలను పడవేస్తుండడంతో వాటి నుండి వెలువడే దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. తరగతి గదిలోకి కూడా దుర్వాసన రావడంతో విద్యా ర్థులు విద్యపై శ్రద్ధ వహించడం లేదు. వర్షాలతో దోమలు, ఈగలు ప్రబలి విద్యార్థులు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని స్థానిక ఎస్సై ప్రమోద్ కుమార్ దష్టికి తీసుకెళ్లా. అధికారులు స్పందించి చికెన్ వ్యర్థాలను వేయకుండా నిరోధించి దుర్వాసన రాకుండా విద్యా ర్థులను కాపాడాలి.

### చికెన్ వ్యర్థాలు వేస్తే జరిమానా : రంజిత్ కుమార్, ఎంపీఓ

నల్లకుంట చెరువు శిఖంలో చికెన్ వ్యర్థాలు వేసే వారికి జరిమానా విధిస్తాం. ముందుగా చికెన్ షాప్ యజమానులకు చికెన్ వ్యర్థాలు వేయవద్దని నోటీసులు జారీ చేస్తాం. నోటీసులను ఖాతరు చేయకుండా వ్యర్థాలు వేసినట్లయితే కేసులు నమోదు చేయడమే కాకుండా, వారికి భారీగా జరిమానా విధిస్తాం.

# మెజార్టీ రైతుల అభిప్రాయమే తుది నిర్ణయం : డీసీఓ

**నవతెలంగాణ-ఆత్మకూరు**

రాష్ట్రంలోని సహకార సంఘాల్లోని సభ్యులు, రైతుల మెజార్టీ అభిప్రాయమే రాష్ట్ర ప్రభుత్వం పరిగణలో తీసుకొని రైతుభరోసా ఆమోదం తెలుపుతుందని వ్యవసాయ శాఖ జిల్లా సహకార అధికారి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని పెంచికలపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజన సభను సొసైటి చైర్మన్ కందికొండ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పెట్టుబడి సహాయంపై రైతుల అభిప్రాయాలు సేకరించాలనే లక్ష్యంతో ప్రత్యేక మహాజనసభను ఏర్పాటు చేస్తుందని గ్రామాల నుండి వచ్చిన రైతులు తమ అభిప్రాయాలు తెలపాలని కోరారు. నీరుకుళ్ళ, పెంచికలపేట,కటాక్షపూర్, హౌజుబుజుర్గు, కామారం, బ్రాహ్మణపల్లి, దేశాయిపల్లి, నందిగామ, గ్రామాల నుండి 111మంది రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పలువురు రైతులు మాట్లాడుతూ ఐదెకరాలలోపు సాగు చేసుకుంటున్న భూములన్నింటికీ, సన్న చిన్నకారు రైతులకు మాత్రమే రైతుభరోసా అమలు చేయాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులకు, ఐటిచెల్లించే వారికి, రియల్ ఎస్టేట్, బీడు భూములకు, గుట్టలకు, నకిలీ పట్టా పాస్‌పుస్తకాలకు, ఖాళీ స్థలాలకు రైతు భరోసా ఇవ్వద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలన్నారు.



ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి విజయ భాస్కర్‌రెడ్డి, ఏఇఒ మాన స, డైరెక్టర్లు ఉడుత రాజేందర్, ముత్యాలరవి, అర్షం అహల్య, పిట్టల సూరయ్య, కోడూరి రమేష్, ముదిగిరి కవిత, తోట చంద్రశేఖర్, అర్షం బాలకృష్ణ, దశవత్ సరోజన, తోట కుమారస్వామి, జిల్లెపల్లి సుధాకర్, సొసైటి సిబ్బంది, పెద్దాపూర్ సీఈవో బి.శ్రీనివాస్, ఆత్మకూరు సీఈవో పి.ఓంప్రకాష్, శాయంపే ట సీఈవో జి.రాజమోహన్, రైతులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగులకు రైతు భరోసా ఇవ్వవద్దు : సయ్యద్ హుస్సేన్ హౌజుబుజుర్గు



ప్రభుత్వ ఉద్యోగులకు వ్యాపారులకు, రైతు భరోసా ఇవ్వొద్దు. ప్రభుత్వం భూములను సర్వేచేసి అర్హులైన రైతులకు వర్తిప చేయాలి. గుట్టలకు, బీడు భూములకు, వెంచర్లకు ఇవ్వొద్దు. అసలైన రైతులకు ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలి.

### వెంటనే రైతు భరోసా ఇవ్వాలి : కితా లీంగన్న నీరు కుళ్ళు



వర్షాకాలం మొదలైన ప్రభుత్వం ఇప్పటివరకు రైతు భరోసా ఇవ్వలేదు. వ్యవసాయం సాగుకు రైతులు అప్పులు తెచ్చి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఖాతాల్లో వేయాలని కోరారు. ప్రభుత్వం సబ్సిడీలతో వ్యవసాయ పనిముట్లు విత్తనాలు ఎరువులు అందించాలి.

# 80 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ




**నవతెలంగాణ-కమలాపూర్**

కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద 80 మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నా మీద కోపం ఉంటే పరవాలేదు కానీ నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. నా నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఎంత దూరమైనా వెళ్లి పోరాడతానన్నారు. నాటి సీఎం కేసీఆర్ ఇచ్చిన లక్ష నూట పదహారు రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీ ఏమైంది ? అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి చెక్కుల పంపిణీ సమయంలోనైనా తులంబంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంతా ఎమ్మెల్యేలు చెక్కులు పంపిణీ చేస్తుంటే మా నియోజకవర్గంలో మాత్రం అధికార పార్టీ నాయకులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక ఇల్లందకుంట మండలాలలో దాదాపు 400చెక్కుల లాప్స్‌అయ్యాయి అని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఇంటి, ఇంటికి వెళ్లి చెక్కులు అందచేశామని తెలిపారు. నేను గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా వుండి అప్పటి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను ఆహ్వానించిన రాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రోటోకాల్ పాటించాలని ఎమ్మెల్యే అన్నారు.

## దర్గా ఉన్నత పాఠశాలలో టై, బెల్టుల పంపిణీ

**నవతెలంగాణ-సుబేదారి**



దర్గా ఉన్నత పాఠశాలలో టై,బెల్టుల పంపిణీ చేశామని హెచ్‌ఎం ఎఎస్‌ఎం.స్వామి తెలిపారు. కాజీపేట ఉన్నత పాఠశాల(జాగీర్), దర్గా పాఠశా లలో ఎన్నారై (సింగపూర్) మోహిత్ మైత్రేయ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు వెంకట సాంబశివరావు-లక్ష్మీ శైలజ, సోదరుడు కార్తికేయసాయి కలిసి వందమంది విద్యార్థులకు టై, బెల్టులు, వేఫర్స్‌లను తమ ప్రతినిధి రామకృష్ణ పంపిణీ చేయడం జరిగిందని హెచ్‌ఎం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో హెచ్‌ఎం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చదివి విద్యార్థుల కంటే దేనిలోనూ తక్కువకామనే ఆత్మవిశ్వాసం పెంచుకోవాలని, నూన్యతా భావాన్ని తొలగించుకొని క్రమశిక్షణ,హుందాతనంతో ఉండాలనే ఉద్దేశంతో వీటిని పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంఎం.స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహాయం చేయాలని సేవాగుణం ఉన్న మోహిత్ మైత్రేయ వారి ప్రతినిధి రామకష్ణ అభినంద నీయులన్నారు.

ఈ సమావేశంలో పూర్వవిద్యార్థి కవి, రచయిత రాజమోహన్,స్టాఫ్ సెక్రటరి కటుకూరి శ్రీనివాస్,ఉపాధ్యాయులు ఎం.సుమలత, బి.సతీష్ పాల్, బి.సునీత, ఎస్.రాజు, బి.సరోజ, వేణుగోపాల్‌రెడ్డి, టి.రాంగోపాల్, యండి.శంషోద్దీన్, వరలక్ష్మి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి సీఎం రేవంత్ రెడ్డి చేయూత

**నవతెలంగాణ-సుబేదారి**

క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయూతనందించారు. శనివారం వరంగల్‌లో తనను కలవలేకపోయిన క్యాన్సర్ బాధిత బాలుడు మహమ్మద్ అదిల్ అహ్మద్ ఉదంతంపై సీఎం స్పందించారు. తక్షణమే వైద్యసహాయం అందించాలని సీఎంవో అధికారులను ఆయన ఆదేశించారు. సీఎం సూచనలతో సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్ బాలుడి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారు. నెల రోజుల క్రితం అదిల్ అహ్మద్ చికిత్స కోసం బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి కి లక్ష రూపాయల ఎల్వోసీ మంజూరు చేసింది. ప్రస్తుతం అదిల్ అహ్మద్ ఆరోగ్య పరిస్థితి పై వేముల శ్రీనివాస్ ఆరా తీశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా కావాల్సిన మరింత సాయం అందిస్తామని ఆయన అదిల్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.



## 'ఉపాధిహామీ' డబ్బులు చెల్లించాలని వినతి

**నవతెలంగాణ-శాయంపేట**



ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో పనులు చేసిన ఉపాధికూలీలకు తక్షణమే కూలీ డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమచేయాలని బీఎస్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం ఎంపీడీవో ఫణి చంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కూలీలు ఉపాధిహామీ పనులు చేసి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కూలీల అకౌంట్లో డబ్బులు జమ కాకపోవడం దారుణమని అన్నారు. రెక్కాడితే కానీ డొక్కడని నిరుపేదలు వేసవికాలంలో కష్టపడి పనిచేసి వచ్చిన డబ్బులతో కుటుంబాలను పోషించుకుందామనుకుంటే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ కూలీలను ఇబ్బంది పెడుతుందని వాపోయారు. పేదలపట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి వీడనాడి తక్షణమే ఉపాధి కూలీడబ్బులు వారి ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనియెడల పేదలు, ఉపాధి కూలీలను, సబ్బండ వర్గాలను ఏకం చేసుకుని ఉద్యమాలు చేస్తామని సుమన్ హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి బీమాచెక్కు పంపిణీ

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**



ప్రమాదవశాత్తు మృతిచెందిన తడుగుల సమ్మయ్య కుటుంబానికి ఫ్రెండ్స్‌యూత్‌క్లబ్ గ్రూప్ ఇన్సూరెన్స్ నుండి రూ.1లక్ష చెక్కును నామిని తడుగుల కొమురమ్మకు సోమవారం అందజేశారు. మండలంలోని కోతులనడుమ గ్రామంలో ఫ్రెండ్స్‌యూత్ క్లబ్ అధ్యక్షుడు భాషబత్తిని రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండోస్ చైర్మన్, కేడీసీసిబి డైరెక్టర్ శ్రీపతి రవీందర్ గౌడ్, బి.దేవేందర్‌రావు, బి.బాబురావు, బి.రవీందర్‌రావు, టి.బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**నవతెలంగాణ-నయీంనగర్**




డాక్టర్స్ డే వేడుకలను హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ స్మారకార్థం ప్రతి సంవత్సరం జులై 1న వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, జిల్లా పాలక వర్గ సభ్యులు, డాక్టర్ కె. సుధాకర్ రెడ్డి, డాక్టర్ ఎం.శేషుమాదవ్, రెడ్ క్రాస్ వైద్యులు డాక్టర్ జె. కిషన్ రావు, డాక్టర్ టి.మదన్‌మోహన్‌రావు, డాక్టర్ మొహమ్మద్ తహర్‌మసూద్‌లను శాలువా, పూలమొక్క, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. డాక్టర్స్ డేసందర్భంగా నాగపురి తన్మయి జయంతి సందర్భంగా స్నేహితులు తలసీమియా బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చి రక్తదానం చేయగా రక్త దాతలను రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్ సర్టిఫికెట్ అందచేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, రక్తదాతలు మదురబోయిన రాజ్ కుమార్, గణేష్, సనత్, ప్రణయ్, హర్షిత, వంశీ, సంతోష్, సన్నీ, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతుమృతి

**నవతెలంగాణ-పరకాల**



రోడ్డు ప్రమాదంలో రైతు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని పైడిపల్లి గ్రామ మూలమలుపు వద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని పైడిపల్లికి చెందిన నాగుల రాజయ్య (70) వ్యవసాయ పని నిమిత్తం మధ్యాహ్నం ద్విచక్ర వాహనం పై పరకాలకు వచ్చి మిరప విత్తనాల బ్యాగులను కొనుగోలు చేసి తిరిగి పైడిపల్లికి వస్తున్న క్రమంలో పరకాలకు చెందిన జ్యోతి ప్రైవేట్ పాఠశాల బస్సు పైడిపల్లిలో విద్యార్థులను దింపి తిరిగి పరకాలకు వచ్చేక్రమంలో పైడిపల్లి మూలమలుపు వద్ద రాజయ్యను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయంపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ రవిరాజు సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన పూర్వ పరాలను తెలుసుకొని స్కూల్ వ్యాన్, ద్విచక్ర వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు, రాజయ్య మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు. మృతుడు రాజయ్యకు భార్య వనమాల, కుమారుడు, కూతురు ఉన్నట్లు తెలిపారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి

### ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని భూపాల పల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు సంబంధిత అధికారుల ను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యు త్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. వర్షాల నేపథ్యంలో ఈదురు గాలుల మూలంగా చెట్లు విరిగిపడటం, స్తంభాలు పడిపోవడం, విద్యుత్ తీగలు ఊడిపడడం వంటి ఘటనలు సాధారణంగా జరుగుతుంటా యని అన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉంటూ ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే స్పందించాలని కోరారు. ఎల్‌సీ తీసుకుంటున్న సమయంలోను స్థానికంగా ఉన్న వినియోగదారులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కిందిస్థాయి సిబ్బందితో నిరంతరం సమీక్షలు చేసుకుంటూ సమాచారం చేరవేసుకోవాలని ఎస్ఈ, డీఈ లకు సూచించారు. చిట్యాల మండలం బావుసింగ్ పల్లి గ్రా మానికి చెందిన రైతు బండి కర్రే ఓదెలు వ్యవసాయ పొలంలో కరెంటు వైర్లు తగిలి సుమారు రూ.1లక్ష విలువ చేసే ఎద్దు చనిపోగా, ఆ ఘటనకు నిర్లక్ష్యంగా వహించిన చిట్యాల ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి వీలైనంత త్వరగా ప్రభుత్వం నుండి సాయం అందేలా చర్యలు తీసు కోవాలని ఎస్ఈని కోరారు. ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చూడాలని సూచించారు. విద్యుత్ ఎస్ఈ మాక్య, భూపాలపల్లి డీఈ నాగరాజు, ఏఈలు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి డీఈఓగా రాజేందర్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి ఇన్‌చార్జి డీఈఓగా నియమితులైన ముద్ద మల్ల రాజేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యాభివృద్ధిని పటిష్ట పరుస్తామని అన్నారు. విద్యావ్యవస్థలో మార్పులు కలిగేలా సమన్వయంతో పనిచేస్తూ సంఘటితంగా ఉండాలన్నారు. విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఆయ నకు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ మాచర్ల శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్లు సురేష్, శ్రీకాంత్, గౌసుద్దీన్, జూనియర్ అసిస్టెంట్స్ శ్రీకాంత్ శశికళ, సెక్టోరల్ అధికారులు రమేష్ లక్ష్మణ్, శైలజ రామకృష్ణ, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ సహాయ కార్యదర్శి శనిగరపు భద్రయ్య, ఆఫీస్ సిబ్బంది మల్లికార్జున్, మహేందర్‌రెడ్డి, శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం : జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దామని, ఇందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములయ్యేందుకు కృషి చేస్తామని జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో ఆపరేషన్ ముస్కాన్ -10కు సంబంధించిన వివిధ శాఖల అధికా రులతో సమన్వయ సమావేశం నిర్వహించి వివిధ విభాగాల అధికారులతో కలిసి వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ..... జూలై 1 నుండి 31వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ లో పోలిస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్స్ అధికారులు, సిబ్బందితో జిల్లాలో భూపాలపల్లి, కాటారం సబ్ డివిజన్ పరిధి రెండు టీమ్‌లు ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు. బాలలతో బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయిస్తే నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల సమాచారం ఉంటే 1098, డయల్ 100కు గానీ, పోలీసులకు గాని తెలయజేయాలని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ పోలిస్ నోడల్ ఆఫీసర్ డిఎస్పి నారాయణ నాయక్, సీడబ్ల్యూసీ చైర్మెన్ దామోదర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద, ఇన్‌స్పెక్టర్లు రవీందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### పోలీసులు జవాబుదారీగా ఉండాలి

పోలీసులు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని ఆయా మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 19 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యల తో పోలిస్ స్టేషన్ వచ్చినప్పుడు, తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు. బాధితుల ఫిర్యాదులపై విచారణ జరిపి, సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్క రించాలని ఆదేశించారు.



## ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి : వైద్యాధికారి పూనెం రామారావు



నవతెలంగాణ-మహాదేవపూర్

సీజనల్ జ్వరాల వ్యాప్తి నేపథ్యంలో ప్రజ లందరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని అంబటిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి పూనేం రామారావు అన్నారు. సోమవారం మండల అం బటిపల్లి పరిధి పెద్దంపేట గ్రామంలో సోమ వారం సీజనల్ వ్యాధుల నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా రోగులను పరీక్షించి రక్త న మూనాలు సేకరించి జిల్లా కేంద్రంలోని తెలం గాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌కు పంపించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. జాండీస్‌తో బాధపడు తున్న ఇద్దరిని జిల్లా కేంద్ర ఆస్పత్రికి రెఫర్ చేశారు. శానిటేషన్, డ్రై డే కార్యక్రమాలతోపాటు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మసుక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ సుధాకర్, ఏఎన్ఎం శ్రీలత, ఆశావర్కర్ సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.











# 'ప్రజావాణి'కి విశేష స్పందన...

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాల యపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దరఖాస్తుల పరి ష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించిన దరఖాస్తులు వస్తున్నాయని, అట్టి దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దర ఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధి కారిని నియమించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తుదారు నికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమా చారం అందించాలని అన్నారు. జిల్లా నలుమూలల నుండి 72మంది ప్రజా వాణిలో దరఖాస్తులు చేసుకున్నట్టు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**గణపురం :** మండల కేంద్రంలోని తహసీల్ధార్ కార్యా లయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఇన్‌చార్జి తహసీల్దార్, డీటీ భాస్కర్ ప్రారంభించారు. మొదటి రోజు 24 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహు ల్ శర్మ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమా నికి రైతుల నుండి విశేష స్పందన వచ్చినట్లు తెలిపారు.

### జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో -72 ఫిర్యాదులు

- మహాదేవపూర్ మండలంలో-51
- రేగొండ మండలంలో-40
- గణపురం మండలంలో- 24
- టేకుమట్ల మండలంలో-12
- చిట్యాల మండలంలో-6 ధరఖాస్తులు
- పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**మహాదేవపూర్ :** మహాదేవపూర్ మండల కార్యాల యంలో సోమవారం నిర్మించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్ధార్ ప్రలాద్ రాథోడ్ తెలిపారు. ప్రతి సోమవారం తహసీల్ధార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించడం తో మొదటి రోజు వివిధ గ్రామాల నుండి భూ సమస్యల పరిష్కారానికి ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**రేగొండ :** రేగొండ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించినట్టు తహసీల్దార్ సత్యనారా యణస్వామి తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాల యంలో భూ సమస్యలపై సెక్షెషన్, పెండింగ్ మోటేషన్, డిజిటల్ సంతకం పెండింగ్ ప్రోహిబిటెడ్ ప్రాపర్టీ, మిస్సింగ్ సర్వేనెంబర్‌లు, విస్తీర్ణం సవరణ, డబుల్ ఖాతా మెర్జింగ్, నేచర్ ఆఫ్ ల్యాండ్ తదితర ధరణి మాడ్యుల్స్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా మం డలంలోని రైతులు తమ భూమి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. అనంతరం కార్యాలయం లో 40 దరఖాస్తులు స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్ రజాక్, జూనియర్ సహాయకులు వేణు, శ్రీకాంత్, ధరణి



ఆపరేటర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

**టేకుమట్ల :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో వివిధ గ్రామాల నుండి భూ సమస్యల పరిష్కారం కో సం 12మంది దరఖాస్తు చేసుకున్నట్టు తహసీల్దార్ విజయ లక్ష్మి తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్క రిస్తామని తెలిపారు. ఎంపీడీవో అనిత, ఎంపీఓ సురేష్, ఏపీవో మాధవి, వెటర్నరీ డాక్టర్ వివేక్, శివ రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** మొదటిరోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 16మంది దరఖాస్తులను స్వీకరించినట్లు చిట్యాల తహసీల్దార్ ఖాజా మొయినుద్దీన్ తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని తహసీల్ధార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. 16 మంది భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసిన లబ్ధి దారుల వివరాలను వారం రోజులు పరిశీలించి పరిష్కారా నికి కృషి చేస్తామని తెలిపారు. ఆర్ఐ భాస్కర్ల రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలి

- జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని



నవతెలంగాణ-గణపురం

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పట్ల విద్యార్థులకు కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని అన్నారు. సోమ వారం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సందాని మాట్లా డుతూ ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టాటా మ్యాజిక్, ఆటోలల్లో విద్యార్థుల తరలింపును ప్రోత్సహించొద్దని అన్నారు. కనీసం 5 ఏళ్ల అనుభవం ఉండి హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లనే విధుల్లో చేర్చుకోవాలని సూచిం చారు. నిబంధనలు అతిక్ర మిస్తే ఉపేక్షించే లేదని అన్నారు. స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలు జరిగినా డ్రైవర్, సంబంధిత యాజమాన్యం పట్ల కఠినంగా వ్యవహరిస్తా మని అన్నారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాల యజమా నులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులకు ఘన సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్





భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిండ్ల రాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించి నగదు అందించారు. పాఠశాల విద్యార్థిని ఊరుకొండ సాహిత్య 2024 పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించగా ఆమె తండ్రి ఊరు గొండ సుధాకర్‌ను సన్మానించి రూ.5016 అందజేశారు. 9.5జీపీఏ సాధించిన ఊరుగొండ శ్లోకకు రూ.3016 అందించారు. మూడవ స్థానం సాధించిన మాను క సింధుకు రూ.2016 నగదు అందజేశారు. నాణ్యమైన విద్యను అందించి విద్యా ర్థులను ప్రోత్సహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గురుజాల సంతోష్ రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సుకుర్, కిసాన్ సెల్ అధ్యక్షులు గట్టు మహేందర్, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల నవీన్, యూత్ నాయకులు ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.



### సీజనల్ వ్యాధుల పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం స్థానిక ఐడీఓసీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, విద్యా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టం మాట్లాడుతూ... వర్షాకాలం దృష్ట్యా అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలి పారు. కలుషిత నీరు, కలిషిత ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా, కామెర్లు వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే అవకాశం ఉందని అన్నారు. డయేరియా సోకిన వ్యక్తులు వాంతులు, వరోచనాలు సంబవిస్తాయని తద్వారా అవయవాలు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ప్రధానంగా ఆరు శాఖల అధికారులు గ్రామస్థాయిలో ప్రజల ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటీనిల్వలు ఉండకుండా దోమలు, ఈగలు ప్రభల కుండా ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని తెలిపారు. నీరు నిలిచే ప్రాంతాల్లో దోమలు వ్యాప్తిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేయాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు. గ్రామ స్థాయిలో ఆశ వర్కర్ల ద్వారా డయేరియా బాధితులు సమీప ఆస్పత్రుల్లో వైద్య సేవలు పొందాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలిన గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపా రు. సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డీపీఓ నారాయణరావు, డీఆర్డీఓ నారాయణరావు, సంక్షేమ అధికారి అవంతిక, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీఈఓ రాజేందర్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'ఎస్‌డీఎల్' యంత్రాలకు పూజ



నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజు పల్లి సింగరేణి కేటీకే 8ఇంక్లైన్‌లో సోమవారం నూతనంగా వచ్చిన ఎస్‌డీఎల్ యంత్రాలకు పూజలు చేశారు. గని మేనేజర్ భాను ప్రసాద్, రాంబాబు పాల్గొని ఎస్‌డీఎల్ యంత్రాలను అండర్ గ్రౌండ్ లోపలికి దింపారు. ఈ యంత్రాలను ఉపయోగించడం ద్వారా ఉత్పత్తి మరిం త మెరుగవుతుందన్నారు.గని పనులు వేగంగా సమర్థవంతంగా జరిగే అవ కాశాలు ఉన్నాయన్నారు. ఖనిజ ప్రొడక్షన్‌లో గణనీయమైన పెరుగుదల సాధ్యం అవుతుందన్నారు. ఇది కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో కూడా సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరి శంకర్, రాజేష్, ఎస్‌డీఎల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చిట్యాల

మండలకేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో జాతీయ వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వైద్యులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ కట్కూరి పద్మ ఆస్పత్రి సూపరింటెండెంట్ జీడీ తిరుపతి, అనస్తీసియా శ్రీకాంత్, గైనకాలజిస్ట్ విద్య, డ్యూటీ డాక్టర్ అఖిలను సత్కరించారు. ఎంపీటీసీ పద్మ మాట్లాడుతూ ఎప్పటి లాగే అంకితభావంతో పని చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాం ట్రాక్ట్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్కూరి నరేందర్, హెడ్ సిస్టర్ విజయ కుమారి, ఫార్మసిస్ట్ నళిని, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సాగు చేసే భూములకే రైతు భరోసా : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

రైతులు సాగు చేస్తూ పంటలు పండిస్తున్న భూములకు మాత్రమే ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు సోమ వారం మండలంలోని చేల్పూర్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన రైతు భరోసా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రైతులు, వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పనిచేస్తున్నాడని అన్నారు. రైతు భరోసా పక్కదారి పట్టకుండా రైతుల కోరిక మేరకే ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశాల అనంతరం రైతుల అభిప్రాయాలు తీసుకొని రైతు భరోసా అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం లాగా బీడు భూములు, రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా అం దించమని స్పష్టం చేశారు. రైతులు వరి ధాన్యం సన్న రకం



వేయడం వల్ల రైతులకు ప్రభుత్వం రూ.500 బోనస్ అంది స్తుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నా రు. రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రేగొండ :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమ వారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో పీఏసీ ఎస్ చైర్మెన్ నడిపెల్లి విజన్‌రావు అధ్యక్షతన నిర్వహించిన రైతు మహాజన సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, పంట రుణమాఫీ అ మలు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం





అధికారంలోకి వచ్చాక తమ మేనిఫెస్టోలో హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రైతులు 5 నుండి 10 ఎకరాల లోపు భూమి కలిగి ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సాగు చేసుకునే రైతులతో పాటు కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఇచ్చే రైతుబంధు సహాయం అందేలా, రైతు బీమా కొనసా గించేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ రైతుల సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. జెడ్పీటీసీ సాయిని విజయ, ఎంపీపీ పున్నం లక్ష్మి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుటోజు కిష్టయ్య, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ సమ్మయ్య



నవతెలంగాణ-మహదేవపూర్

వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని, రోగు లకు సరిపడా మందులు అందు బాటులో ఉంచాలని, ఆస్పత్రికొచ్చే రోగుల పట్ల స్నేహ పూర్వకంగా మెలగాలని ఎంపీపీ పంత కాని సమ్మయ్య అన్నారు. కాటారంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. ఆస్పత్రికి సంబందించిన పలు అభివృద్ధి కార్య క్రమాలపై డాక్టర్ మౌనిక, ఆస్పత్రి సిబ్బందితో చర్చించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఎంపీపీ సమ్మయ్య అధ్యర్యంలో డాక్టర్ మౌనిక ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అడ్డూరి బాపు, ఏపీఓ వెంకన్న, డాక్టర్ మౌనిక ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | జులై 02, 2024 | www.navatelangana.com


# గ్రామ గ్రామాన దొడ్డి కొమురయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించాలి

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్

**నవతెలంగాణ-జనగామ**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఈనెల 4న గ్రామ గ్రామాన నిర్వహించాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి సాదం రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమీటి, జనగామ జిల్లా కేంద్రంలోని బీరప్పగుడి ఆవరణలో జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాదం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్ట్ పార్టీల ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య, అన్న దొడ్డి మల్లయ్యలు భూమికోసం, భుక్తికోసం వెట్టి సాకిరీ విముక్తికోసం



గ్రామగ్రామన ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేశారన్నారు. క్రమంలో దేవరుప్పుల మండలంలోని కడవేండి గ్రామంలో గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించి దేశానికే ఆదర్శంగా నిలిచి ప్రజల సమస్యలు పరిష్కారం కోసం అని కమ్యూనిస్టులతో కూడి పోరాటం నిర్వహించారన్నారు. పోరాటాలు నిర్వహిస్తున్న క్రమంలో కడవెండి గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న వారి పైన దొరలగుండాల చేతిలో కాల్పులో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 1946లో నేలకొరిగాడన్నారు. ఆనాటి నుండి గొల్లకురుమలు దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 4న గురువారం జిల్లాలోని గ్రామ గ్రామాన దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సంగం జిల్లా ఉపాధ్యక్షులు గుండ వెంకటయ్య, మేకల మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు,జనగాం టౌన్ అధ్యక్షులు ఉలిగిల్లా చంద్రయ్య ఇంటే శ్రీనివాస్, బొల్లరాజు, కేమీడి ఉపేందర్, రెవిల్లి రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మరిగడి-గానుగుపహాడ్ లింకు రోడ్డుపై వెంటనే బీటీ రోడ్డు వేయాలి : సీపీఎం



**నవతెలంగాణ-జనగామ**

జనగామ మండలం మరిగడి గ్రామం నుండి గానుగుపాడు మెయిన్ రోడ్డు ను లింకు చేస్తూ ఉన్న మట్టి రోడ్డును వెంటనే బీటీ రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని సిపిఎం జనగామ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టరేట్లో నిర్వహించిన గ్రీవెన్స్ లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిపిఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ మాట్లాడుతూ మరిగడి గ్రామం నుండి గానుగుపాడు లింకురోడ్డు సంవత్సరాల తరబడి నుండి మట్టిరోడుగా ఉన్నదని, వర్షాలకు పూర్తిగా కోతకుగురై గుంతలుగా, కయ్యలు కోసుకుపోయిందన్నారు. ఈ దారి గుండా మరిగడి గ్రామం చుట్టుపక్కల గిరిజన తండాలు పరిసర గ్రామాలకు పోయేవారు అనేక ఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రిపూటలో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని గత నాలుగు రోజుల క్రితం బడి పిల్లలు వెళుతున్న స్కూలు బస్సు తృటిలో ప్రమాదం నుండి బయటపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఈదారిలో ట్రాక్టర్ కూడా బోల్తాబడ్డదని అధికారుల దృష్టికి తీసుకుపోతే వెంటనే రోడ్డు మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఆచరణలో చేసింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అందుకోసం వెంటనే జనగామ జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చొరవ తీసుకొని మరిగడి గానుగుపాడు లింకు వయా జనగామ హుస్నాబాద్ రోడుకు త్వరితగతిన బీటి రోడ్డు సాంక్షన్ చేసి ప్రజల ఎదుగుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.ఉపేందర్, నాయకులు కూరాకుల శ్రీనివాస్ బోడ రాములు బాల్నే కిష్టయ్య బండి చందర్ బాల్నే రాజు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుదారునికి సరైన సమాచారం ఇవ్వాలి

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

కలెక్టర్ కార్యాలయానికి వచ్చే దరఖాస్తుదారునికి సరైన సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లోని ర్వహించిన అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గ్రీవెన్స్‌కు వచ్చే దరఖాస్తుదారులకు మండల స్థాయిలోనే అధికారులు సరైన సమాచారం ఇవ్వాలని, సమస్య పరిష్కారం కొరకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అన్ని తీసుకొచ్చే విధంగా అవగాహన పరచాలన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో జాప్యం తగదని హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలన్నారు. 90శాతం దరఖాస్తులు భూ సంబంధిత సమస్యలపైనే వస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డిఓ వెంకన్న, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిఆర్డిఏ పిడి మొగులప్ప, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మకుంటలో ఓపెన్ థియేటర్ నిర్మాణం చేయాలి

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో కళ, సాహిత్య, ప్రజాహిత కార్యక్రమాల నిర్వహణ కోసం ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణం చేయాల ని కోరుతూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ కు సోమవారం కవులు, కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బతుకమ్మ కుంటలో కళావేదిక నిర్మాణం కోసం 25 కళా సాహిత్య సంస్థలు మద్దతు ప్రకటించాయని ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో కవులు, కళాకారుల ఐక్యవేదిక ప్రతినిధులు జి.కృష్ణ, జనగామ రచయితల సంఘం ప్రతినిధి అయిల సోమ నరసింహచారి, శ్రీ శ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, పోతన సాహిత్య కళావేదిక మాన్యపు విజేందర్, తెలంగాణ రచయితల వేదిక చీటూరు నరసింహులు, మ్యూజిక్ అసోసియేషన్ ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అసత్య ప్రచారాలు మానుకోవాలి : కాంగ్రెస్

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**



మున్సిపల్ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రత్యర్థి నాయకులతో చేతులు కలపడానికి ప్రయత్నించారని, ఈ విషయమై అధిష్టానానికి ఆయన పూర్తిస్థాయిలో వివరణ కూడా ఇవ్వలేకపోయారని పిసిసి సభ్యులు చెంచారం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ రంగాల కళ్యాణి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. సోమవారం డిసిసి కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మండలాధ్యక్షుడు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థులతో చేతులు కలిపిన సుధాకర్ పార్టీ అభ్యర్థి ఓటమికి కారణమయ్యారని ఆరోపించారు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులమని ప్రచారం చేసుకుంటున్న సుధాకర్ లాంటి వ్యక్తులను అధిష్టానం ఎన్నిసార్లు హెచ్చరించి, నోటీసులు ఇచ్చినా మార్పు రాలేదన్నా రు. ఈ కార్యక్రమంలో నర్సింగరా వు, జనగామ పిఎసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్, జాఫర్ షరీఫ్, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, మాసాపేట రవీందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## చార్టెడ్ అకౌంటెంట్‌కు సన్మానం

**నవతెలంగాణ-లింగాలఘనపురం**



వాసవి క్లబ్ ఆఫ్ లింగాలఘనపురం మండలం ఆధ్వర్యంలో సోమవారం చార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవం సందర్భంగా వారికి సన్మానం చేయడం జరిగింది. డాక్టర్ దినోత్సవం సందర్భంగా డాక్టర్లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు దారం అశోక్, సభ్యులు రామకష్ణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 3న ఈరవెన్నులో పీఏసీఎస్ సమావేశం

**నవతెలంగాణ-పాలకుర్తి**

పీఏసీఎస్ ఎల్లారాయిని తొర్రూరు ఆధ్వర్యంలో పాలకుర్తి మండలం ఈరవెన్నులోని రైతువేదికలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు సంఘం కార్యదర్శి ఎం. రణధీర్ తెలిపారు. ఈ మహాజన సభకు సంఘ పాలకవర్గం, సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## ప్రజావాణి ప్రతీ దరఖాస్తు పరిష్కరించాలి : కలెక్టర్



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖా స్తును తప్పనిసరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వా నాబాషాషేక్ అధికారులను ఆదేశించా రు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను తక్షణమే పరిష్కరిస్తూ, మరికొన్ని ద రఖాస్తులను సంబంధిత అధికారులకు జారీచేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో అందించిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో వెంకన్న, జెడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డిఆర్‌డిఓ మొగులప్ప, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకువెళతాం

- పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సీరెడ్డి



**నవతెలంగాణ-కొడకండ్ల**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అండదండలతో పాలకుర్తి నియోజకవర్గంలో పాటు కొడకండ్ల మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలతో అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామాల వారిగా రివ్యూ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కొత్త,పాత నాయకులతో కలిపి మండలాన్ని మరింత ముందుకు తీసుకువెళదామని కాంగ్రెస్ కార్యకర్తలకు ఎమ్మెల్యేతోపాటు నేను కూడా వారి కష్టసుఖాల్లో పూర్తిగా పాలుపంచుకోవడం జరుగుతుందన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని అన్నారు.

కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న అంతర్గతలింకు రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్, విద్యుత్ సౌకర్యం నియోజకవర్గంలో మెరుగైన వైద్యం, విద్య అందించడం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. చెన్నూర్ రిజర్వాయర్ పనులు పూర్తి కావస్తున్నాయని త్వరలోనే కాలువల ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో నిలిచిపోయిన క్రీడా ప్రాంగణ పనులతో పాటు అసంపూర్తిగా ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయ పనులు సెంట్రల్ లైటింగ్ పనులను త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు, వివిధ గ్రామాల పార్టీ బాధ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే పురస్కరించుకొని వైద్యులకు సన్మానం



**నవతెలంగాణ-పాలకుర్తి**

నవతెలంగాణ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని ప్రైవేటు వైద్యులను 'నవతెలంగాణ' నియోజకవర్గ జర్నలిస్టు గుగులోతు దేవోజి ఆయా ప్రైవేటు ఆసుపత్రులలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో గల శ్రీ హరిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గుగులోతు సంజయ్ నాయక్, ఓంసార్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఆవిరినేని అపర్ణ, ఆరాధ్య డయాగ్నస్టిక్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చిలుకమారి నాగేశ్వర్, శ్రీయశోద క్లినిక్ మెడికల్ జనరల్ స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చిదురాల మహేందర్, శ్రీ వెంకటేశ్వర మెడికల్ జనరల్ స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వేముల శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 'నవతెలంగాణ' దినపత్రిక ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సన్మానాలు పొందడం ఆనందంగా ఉందని అన్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే తరుణంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులతో విష జ్వరాలు, డయేరియా లాంటి వ్యాధులు ప్రభలుతాయని వ్యాధులను నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



జాతీయ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సోమవారం ల యన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డేను నిర్వహించారు. డాక్టర్స్ డే సం దర్భంగా డాక్టర్ మంద బుచ్చిరెడ్డి, డాక్టర్ భూక్య రవి రాథోడ్, డాక్టర్ ఆవిరినేని అపర్ణ, డాక్టర్ సంజయ్, మహేందర్ లను సన్మానించారు. అనంతరం మాచర్ల పుల్లయ్య అధ్యక్షతన డాక్టర్ బిసిరాయ్ జన్మదినం సందర్భంగా డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే సందర్భంగా సన్మానాలు బాధ్యతలను మరింత పెంచాయని వైద్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జో న్ చైర్మన్ బజ్జూరి వేణుగోపాల్, చార్టర్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాఘవరావు, పల్లె పాటి జైపాల్‌రావు ,క్లబ్ కార్యదర్శి చిదురాల మహేందర్ , కోశాధికారి పబ్బ సంతోష్, పన్నీరు సారంగపాణి, కృపాకర్, గజ్జి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## సీఎం హామీని తుంగలోతొక్కిన అధికారులు

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

రాష్ట్రంలో మూతపడిన ప్రతి పాఠశాలన్నింటిని తెరిపించి బడులు నడుపుతామని ముఖ్యమంత్రి బహిరంగంగా ఇచ్చిన హామీకి భిన్నంగా విద్యాశాఖ అధికారులు అనధికార హేతుబద్ధీకరణ చేస్తూ ఉపాధ్యాయ పోస్టులు దాచి ఉంచడం సరైనది కాదని, ఇది ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే కుట్ర అని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ సోమవారం అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్‌లో జిల్లా విద్యాధికారులు నిన్నటివరకు ప్రదర్శించిన ఖాళీల జాబితాలోని మొత్తం ఖాళీలు, బదిలీల కౌన్సెలింగ్ సమయంలో చూపించకుండా, అనధికారిక రేషనలైజేషన్‌ను అమలు చేసి ముఖ్యమంత్రి హామీ కి తూట్లు పొడిచి, బడుల మూసివేతకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి హామీని పరిగణలోనికి తీసుకుని అన్ని ఖాళీలను భర్తీ చేయాలని, ప్రాథమిక స్థాయిలో తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున ఉన్నప్పుడే విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందని, అందుకు అనుగుణంగా స్టాఫ్ ప్యాటరన్ రూపొందించి అన్ని ఖాళీలు బదిలీల్లో, డియస్సి నియామకాల సమయంలో చూపాలని, బదిలీలలో జరిగిన అవక తవకలు సరిచేయాలని డిమాండ్ చేశారు.

## తాగునీటి సమస్యను తీర్చిన పూర్వ విద్యార్థులు

**నవతెలంగాణ-కొడకండ్ల**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడు తున్నారని హెచ్‌ఎం ద్వారా సమాచారం తెలుసుకున్న 1991-92 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు ఏడాది పొడవునా మినరల్‌వాటర్ అందిస్తామని ప్రధానోపాధ్యాయునికి హామీ ఇచ్చి విద్యార్థుల తాగునీటి సమస్యను తీర్చారు.

ఈ సంవత్సరం పాఠశాలలో 10/10 ర్యాంకు సాధించిన రేనేస్వరికి రూ.5వేల నగదు, ఈజీఎస్ డైరెక్టర్ అందే యాకయ్య రూ.2వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో 1991-92 బ్యాచ్ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే ధ్యేయం : రాపాక

**నవతెలంగాణ-పాలకుర్తి**



గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడమే ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని కొండాపురం గ్రామాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి సందర్శించి పరిశీలించారు. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలతో పాటు పెండింగ్లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగ అంజయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ పార్టీ సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. గ్రామంలో ఇళ్లపై నుండి విద్యుత్ లైన్ ఉండడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయని వాటిని తొలగించేందుకు చర్యలు చేపడతామన్నారు. రైతులు బావుల వద్దకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు. నూతన గ్రామపంచాయతీ భావన నిర్మాణానికి ఎమ్మెల్యే సుముఖంగా ఉన్నారన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిం చేందుకు, గ్రామంలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుచున్నారని తెలిపారు. లింకు రోడ్లన్నింటిని పూర్తిచేసే బాధ్యత ఎమ్మెల్యే తీసుకుంటుందని అన్నారు. రాబోవు స్థానిక సంస్థలఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గద్దం యాకసోమయ్య, సే వాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగంకుమార్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, సాయిలు, అనిల్, శోభన్ బాబు, గద్దం బాబు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీని కలిసిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**



కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతి నిధులు, నాయకు లతో కలిసి సోమవారం డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి డిసిపి రాజమహేంద్రనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిసిపికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని డిసిపితో కొమ్మూరి ఈ సందర్భంగా చెప్పారు. కొమ్మూరి వెంట డీసీపీని కలిసిన వారిలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గదెపాక రామచంద్రం, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి, జనగామ పిఏసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, నాయకులు నర్సింగ్ రావు, పార్టీ న్యాయవిభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆబాద్ లయన్స్ క్లబ్‌కు అవార్డు

- జిల్లాలో బెస్ట్ రీజియన్ చైర్మన్ గా రాజశేఖర్ రెడ్డి
- సెకండ్ బెస్ట్ అధ్యక్షునిగా శ్రీభాష్యం రఘు




**నవతెలంగాణ-జనగామ**

లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 320ఎఫ్ జిల్లా లో గల 8 రీజియన్ లలో బెస్ట్‌రీజియన్ చైర్మన్‌గా జనగామ ఆబాద్‌క్లబ్‌కు చెందిన లయన్ కదిరె రాజశేఖర్‌రెడ్డికి అవార్డు లభించింది. ఆదివారం రాత్రి వరంగల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాలలో జరిగిన జిల్లా అవార్డ్స్ నైట్ సభకు జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథి మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హెచ్ రాజిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి అవార్డు ప్రదానం చేశారు. 2007లో లయన్స్ సంస్థలో చేరిన రాజశేఖర్‌రెడ్డి 2013-14లో జనగామ ఆబాద్‌క్లబ్ అధ్యక్షునిగా సేవ చేశారు. అనంతరం 2022-23లో జోన్ చైర్మన్ గా పనిచేసే అప్పటి జిల్లా గవర్నర్ కన్నా పరశురాములుచే ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో రీజియన్ చైర్మన్‌గా ప్రథమ స్థానంలో నిలిచారు. ఆబాద్ క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు జిల్లాలో గల 90 క్లబ్‌లలో సెకండ్‌బెస్ట్అవార్డునందుకున్నారు. అన్న ప్రసాద వితరణ, మెంబెర్షిప్ గ్రోత్‌లో ప్రత్యేక అవార్డులందుకోగా ఈ క్లబ్ కు చెందిన గ్లోబల్ యాక్షన్ టీం సర్వీస్ విభాగం నాయకుడు వి.ప్రసాద్‌రావు, గ్లోబల్‌యాక్షన్ టీం విస్తరణ విభాగం నాయకుడు ఎ. బిక్షపతి, ఇంకా ఈ క్లబ్ కోశాధికారి ప్రవీణ్, జిల్లా చైర్మన్లు పబ్బ చంద్రశేఖర్, నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్‌రావు, పులుగం సురేశ్ లు కమిటెడ్ లీడర్ అవార్డు అందుకున్నారు. అవార్డులు సాధించిన నాయకులను క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ లు డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి, కన్న పరశురాములు, నూతన అధ్యక్షుడు డాక్టర్ పి.నాగేశ్వరరావు, ఇతర సభ్యులు అభినందించారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

**నవతెలంగాణ-జనగామ**



దేశ సమగ్రతకు, పురోగాభివృద్ధికి పాటుపడిన మహనీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో డాక్టర్ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ పీ.అనిల్ బాబు అధ్యక్షత వహించగా అధ్యాపకులు వెంకటేశ్వర్లు, మధు, సుమంత్, లక్ష్మయ్య, సోమేశ్వర చారి, నాజియా సుల్తానా, స్టాఫ్ నర్స్ పావని, డిప్యూటీ వార్డెన్ సల్మాన్, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## బుర్ర అపర్ణకు డాక్టరేట్

**నవతెలంగాణ-జనగామ**



జనగామ మండలం ఓబులకేశవాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బుర్ర శంకరయ్య గౌడ్ లక్ష్మీ దంపతుల కుమార్తె బుర్ర అపర్ణకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మానియ విశ్వ విద్యాలయం ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ కలీం అహ్మద్ జలీలి మార్గదర్శనంలో అపర్ణ 'ఎలక్ట్రికల్ అండ్ మాగ్నెటిక్ ప్రాపర్టీస్ ఆఫ్ ఎన్‌ఐ-ఎంజీ-జీడి అండ్ కో-జడ్ఎన్-జీడి నానో ఫెర్రిటీస్' అంశంపై పరిశోధన గ్రంథంసమర్పించారు. భర్త లగ్గాల అంజనేయులు గౌడ్ ప్రోత్సాహంతో రిషిత్ గౌడ్ అనే 18 నెలల కుమారుడు ఉన్నప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో డాక్టరేట్ సాధించడం అపర్ణ పట్టుదలకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఓబులకేశవపురం గ్రామంలో పదవ తరగతి వరకు చదివిన అపర్ణ జనగామ ఏబివి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఏకశిలా డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తిచేసి నిజాం కళాశాల హైదారాబాద్‌లో ఎంఎస్సి పూర్తి చేసారు. అపర్ణ డాక్టరేట్ సాధించడం పట్ల ప్రొఫెసర్లు, అధ్యాపకులు అభినందించారు.

## ఘనంగా రానునాయక్ జయంతి

**నవతెలంగాణ-కొడకండ్ల**



నిజాం నిరంకుశ పాలనకు దొరల భూస్వా ముల కు వ్యతిరేకంగా భూమికో సం భుక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడైన రానునాయక్ జ యంతి వేడుకలను మండలంలోని మొండ్రాయి గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హేమానినాయక్, గోవింద నా యక్, ధూ మానాయక్, కిషన్ నాయక్ హరిచంద్ర నా యక్, వినోద్‌నాయక్, సోములు నాయక్, సూరజ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథంకు విప్లవ జోహార్లు

**నవతెలంగాణ-బయ్యారం**



విప్లవోద్యమానికి అంకితమై విశ్వనాథం పని చేశాడని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో గుండెపోటుతో మరణించిన ఎల్.విశ్వనాథం చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఆయన మరణం విప్లవోద్యమానికి తీరని లోటు అని, అతని మరణానికి సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఊకే పద్మ, సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి భిక్షం, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ సీనియర్ నాయకులు బీరెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, కొదుమూరి నాగేశ్వరరావు, జరిపోతుల బుచ్చయ్య, ఏనుగుల మురళి, నడికొండ మహేష్, పొన్నం రమేష్, కస్నబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటాం

### గ్రామానికి ఒక మీ-సేవా ఇస్తామని ప్రకటించడం పట్ల హర్షం..

**నవతెలంగాణ-నెల్లికుదురు**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఊరుకొక మీసేవ కేంద్రాన్ని ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి హర్ష వ్యక్తం పకటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఎండీ.రేష్మ మౌలానా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని విధంగా మహిళల అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తుందదన్నారు అందులో భాగంగా గ్రామానికి ఒక మీసేవ సీఎం రేవంత్ రెడ్డి ఇవ్వడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి మహిళలు అండగా ఉంటారన్నారు. ఇవ్వడమే కాకుండా వాటి పరికరాల కొనుగోలు కోసం కూడా రూ.రెండు లక్షల 50 వేల రూపాయలను ప్రభుత్వం సహాయం చేస్తానని చెప్పడం మహిళలకు అదృష్టమన్నారు. మహిళా సంఘాలు సీఎం రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.



## పథకాల్లో పారదర్శకతకు సీఎం రేవంత్ రెడ్డి కృషి..

### అర్హులకు మాత్రమే రైతు భరోసా

### పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి

**నవతెలంగాణ-మరిపెడ**

కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన లబ్దిదారులకు మాత్రమే పథకాలు వర్తిస్తాయని ప్రజలు రైతుల అదృష్టం మేరకే వచ్చే ఐదు సంవత్సరాలు రైతు భరోసా కేటాయిస్తామని పీఏసీఎస్ మరిపెడ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో మరిపెడ, చిన్నగూడూరు మండలాలకు సంబంధించి డిఏఓ అభిమన్యుడు ఏర్పాటు చేసిన రైతు భరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత రెండు మండలాలకు సంబంధించి రైతుల నుంచి రైతు భరోసా ఎన్ని ఎకరాల మేరకు ఇవ్వాలనే దానిపై అభిప్రాయాలు సేకరించారు రైతుల అభిప్రాయాలు మేరకు మెజారిటీ పది ఎకరాల వరకు రైతు భరోసా వేయాలని సూచించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాల అమల్లో పారదర్శకత ఉంటుందని, అర్హులు పేదలకు కాంగ్రెస్ ఎల్లప్పుడు ఆపన్నహస్తం అందిస్తుందన్నారు. రైతులకు ఎలాంటి ఆలోచన ఉన్నా అధికారులకు తెలియజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన సన్న, మధ్య కారు రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు తప్పనిసరిగా సాగు చేసుకోవాలని, అధికారులకు పంట సాగు గురించి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల మేలు చేకూరుస్తుందని, రానున్న ఐదేళ్ల కాలంలో రైతులకు కావలసిన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీను బాబు, పీఏసీఎస్ సీఈఓ బొల్లపల్లి నరేష్, ఏఈఓలు సైదమ్మ, శ్రీకాంత్, శశి కుమార్, ప్రసాద్, అవినాష్, శ్వేత, డైరెక్టర్లు భాను, హరినాయక్, బాషిపంగు సైదమ్మ, ధారావత్ శ్రీను, జనక ఏకస్వామి, పులుసు వెంకన్న, ఈరగాని హేమలత, గూగులోతు వీరన్న, మంగ వెంకన్న, వెంకన్న, గుగులోతు బాలకిషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద హైస్కూల్ అనుమతిని రద్దు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు..

**నవతెలంగాణ-కేసముద్రం రూరల్:**



కేసముద్ర పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీవివేకానంద హైస్కూల్‌లో ప్రభుత్వం నియమనిబంధనలకు విరుద్ధంగా శ్రీ చైతన్య పేరుతో అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీవివేకానంద హైస్కూల్ పర్మిషన్‌ను రద్దు చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదుచేసిన డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న స్కూల్లో రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ చెప్పకుండా నిబంధనలను తుంగలో తొక్కుతూ సీబీఎస్ఈ, టెక్నో కర్రీకులం పేరుతో వేల రూపాయల్లో పుస్తకాల ఫీజులు, స్కూల్ ఫీజులను వసూళ్లు చేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులను శ్రీ చైతన్య పేరుతో మోసం చేస్తూ అంగట్లో సరుకుగా విద్యను మార్చి, విద్యతో వ్యాపారం చేస్తున్న శ్రీవివకానంద హైస్కూల్ పర్మిషన్‌ను రద్దు చేయాలన్నారు. విద్యా నిబంధనలను అతిక్రమిస్తూ నడుస్తున్న శ్రీవివేకానంద హైస్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ, డీఈవో కి పలుమార్లు విన్నవించుకున్న వారు స్పందించకపోవడం పై అనేక అనుమానాలు తావిస్తున్నాయని వెంటనే ఈ విషయంపై కలెక్టర్ జోక్యం చేసుకొని విద్యాశాఖ అధికారులపై, శ్రీవివేకానంద స్కూల్ పర్మిషన్‌ను రద్దు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశానన్నారు.

## ఎంపీ బలరాంనాయక్‌కు పీసీసీ అధ్యక్ష పదవిని కేటాయించాలి

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య

**నవతెలంగాణ-నెల్లికుదురు**



మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పదవిని ఇవ్వాలని నెల్లికుదురు మండల కేంద్ర పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆకుల నరసయ్యలు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలరాం నాయక్ గతంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లేకున్నా పార్టీని పట్టుకొని 10 సంవత్సరాల కాలం కార్యకర్తలతో కలిసి కార్యకర్తల సమస్యల పరిష్కారం పట్ల ఎంతగానో పోరాడిన వ్యక్తి అని అన్నారు. కార్యకర్తలకు ఆపద వస్తే వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరించే దిశగా వెళ్లేవారన్నారు. పార్టీ గెలుపు కోసం ఇటీవల ఆయన ఎంతగానో కష్టపడి కార్యకర్తలతో కలిసి గ్రామ గ్రామాలలో పర్యటించి కార్యకర్తలకు అండగా ఉంటుందని చెప్పుకుంటూ రాష్ట్రస్థాయిలో ఎంతో గుర్తింపు పొందిన వ్యక్తిగా ఉన్నారన్నారు అంతకాకుండా సోనియాగాంధీకి మంచి పరిచయం ఉన్న వ్యక్తి కావున తెలంగాణ రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే సత్తా ఉన్న వ్యక్తి అని అన్నారు అలాంటి వ్యక్తికి తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవి ఇవ్వడంలో ఎలాంటి ఆలోచన లేకుండా ఇవ్వాలని తెలిపారు.

## బీసీ హస్టల్ వార్డెన్లను సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ

**నవతెలంగాణ-మహబూబాబాద్**



విధి నిర్వహణలో సమయ పాలన పాటించని వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశార్పు సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖా అధికారి నరసింహస్వామికి వినతిపత్రం అందజేసినారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జిల్లా బీసీ హస్టల్ వార్డెన్లు తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారన్నారు..రోజూ వరంగల్, మహబూబాబాద్ ప్రాంతాల నుండి వస్తూ, పోతూ విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదన్నారు..విధులకు హజరు కాకున్న అంటెడెన్స్ వేసుకుంటున్నారని తెలిపారు.జిల్లా ఉన్న బాలికల హస్టళ్ల వార్డెన్లు రోజూ వస్తూ ,పోతూ ఉండడం వలన వారి రక్షణ కరువు అయిందఅన్నారు. సమయపాలన పాటించని వార్డెన్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గంధసిరి జ్యోతి బసు, రాజేష్, మహేష్‌లు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### మన ఊరు మన ఎమ్మెల్యే కార్యకమ్రంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

**నవతెలంగాణ- తొర్రూర్ రూరల్**

గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు సోమవారం మండలంలోని మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఫతేపురం, పోలేపల్లి గ్రామాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన విద్యుత్ సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు అసంపూర్తిగా పేరుకుపోయిన రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి గ్రామాల్లోని ప్రజలు తీసుకువచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తున్నామని ఇకముందు కూడా చేస్తానని, గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులతో మాట్లాడి తొందరగా పూర్తి చేస్తానన్నారు గత ప్రభుత్వం చేసిన పనులు అసంపూర్తిగా మిగిలిపోయి ప్రజలకు ఇబ్బందులుగా మారాయని ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 75 వన మహోత్సవంలో భాగంగా ఫతేపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మొక్కలను నాటారు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, ఎంపిటిసి ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు అంకుష్, ఎంపీడీవో సిలార్ సాహెబ్ పంచాయతీరాజ్ ఏఈ యుగేందర్, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదగాని సోమన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు, తదితరులు, పాల్గొన్నారు..





## విద్యార్థుల బోధన ఫీజులు, ఉపకార వేతనాల బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

### ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**నవతెలంగాణ-తొర్రూరు**

బోధన ఫీజులు, ఉపకార వేతనాలు బకాయిలు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పిజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్స్ రూ. 7వేల కోట్ల పైగా పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బోధన ఫీజులు, ఉపకార వేతనాల బకాయిలు నాలుగేళ్లుగా విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారన్నారు. ఈవిద్యా సంవత్సరానికి గాను రూ.7 వేల కోట్లకు చేరుకున్నాయని దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధంగా మారిందన్నారు. ప్రభుత్వం ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన దాదాపు రూ.1500 కోట్లకు పైగా బిల్లులకు సంబంధించిన టోకెన్లను అక్కడే ఉన్నాయని,ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన బిల్లులో మార్చి 31 లోగా విడుదల చేయాల్సిన ఉండగా చేయకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభించిందని, ఈప్రభుత్వం కూడా అదే విద్యా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల కాలంలో విద్యా రంగానికి చేసిందేమీ లేదని ఆయనన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న పీజీ రీయింబర్స్‌మెంట్, స్కాలరిషిప్పులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామరాజు, యాకయ్య వెంకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్



**నవతెలంగాణ-మహబూబాబాద్**

గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున ఐడిఓసి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పీ సీఈవో నర్మదలతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో (161) దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. అందులో వ్యవసాయ శాఖ, డిఆర్డిఓ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ శాఖ నుంచి అధికంగా దరఖాస్తులు వచ్చాయని, గ్రీవెన్స్ దరఖాస్తులను పరిశీలించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. సమస్యల పై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు వీలున్న దరఖాస్తులను. త్వరగా పరిష్కరించి, పరిష్కరించుటకు వీలు లేని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తు దారునికి వివరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దచెరువు కాలువలకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలి

**నవతెలంగాణ-బయ్యారం**



మండల ప్రజల జీవనాధారమైన బయ్యారం పెద్ద చెరువు కాలువలకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు అన్నారు. సోమవారం స్థానిక వేజేళ్ళ సైదులు రావు భవనంలో సీపీఎం మండల కమిటీ సమావేశం చంటి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. చెరువు ప్రధాన కాలువలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతుల రాజకీయ పార్టీల ఆందోళన మేరకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం నాట్లు వేసే సమయంలో కాలువల మరమ్మత్తులకు కొద్దిపాటి నిధులు విడుదల చేసి తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నాయని ఆరోపించారు. దీనివల్ల ఆయకట్టు చివరి రైతులకు సక్రమంగా నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడడమే కాక పంటలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు అనేక మార్లు ఆందోళనలు విజ్ఞాపనలు చేసినప్పటికీ ప్రభుత్వం, అధికారులలో చలనం లేదని ఆరోపించారు. శతాబ్దాల కాలం క్రితం నిర్మించిన కాలువలు రోజు రోజుకు క్షీణించుకుపోయి కాలువ కట్టలు బలహీన పడడం, డ్రాపూలు శిథిలమవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు అధికార పక్షంలో ఉన్నప్పటికీ చెరువు అభివృద్ధి పట్ల కాని, కాలువల మరమ్మత్తు పట్ల కాని శ్రద్ధ వహించటం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేయడం, చెరువు గొప్పతనాన్ని వివరించడం తప్ప అభివద్ధికి గతంలో ఎన్నికైన ఏ ఎమ్మెల్యే అయినా కృషి చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం లో జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఉన్నారని, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కలుగజేసుకొని చెరువు అభివృద్ధికి మంత్రుల సహకారం తీసుకొని, ఇప్పటికైనా చెరువుని అభివృద్ధి పరచడం, కాలువలకు శాశ్వత ప్రాతిపదికన సిమెంట్ లైనింగ్ తో పునర్నిర్మాణం జరపడం చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల రైతులతో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు యాకూబ్, తిరుపతిరావు, మోహన్, పురుషోత్తం, శిలార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలి

**నవతెలంగాణ-బయ్యారం**



దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా సీపీఐఎంఎల్, న్యూడెమోక్రసీ రెండు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రదర్శన సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..పోరాటాలకు వారసులుగా నిలబడుటకు రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఐక్యంగా దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను ఖమ్మంలో జరుపుతున్నాయని, విప్లవ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా రెండు పార్టీల తెలంగాణ రాష్ట్ర కమిటీలు పిలుపునిస్తున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు యాకన్న, ఊకే పద్మ, సబ్ డివిజన్ నాయకులు రామగిరి భిక్షం, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ నాయకులు బీరెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, కూనూరి యుగేందర్, కొదుమూరి నాగేశ్వరరావు, నిడికొండ మహేష్, పొన్నం రమేష్, ఊకే శేషు తదితరులు పాల్గొన్నారు.

**గార్ల:**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా జూలై 4న ఖమ్మం లో జరిగే ప్రదర్శన ను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ పార్టీ మండల కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు.ఖమ్మంలో జరిగే దొడ్డి కొమురయ్య వర్ధంతిని జయప్రదం చేయాలని మండలంలోని చిన్నకిష్టాపురంలో సోమవారం గోడ పత్రికను అవిష్కరించి మాట్లాడారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు దేశంలో పెట్రేగిపోతున్న ఫాసిజానికి వ్యతిరేకంగా, హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు వి.సక్రు, వి.హరి, లక్ష్మణ్, మంజి, రవి, మోహన్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఈతలో ఏడు మేకపిల్లలు...

**నవతెలంగాణ-మరిపెడ**



ఒకే ఈతలో ఒకట్నుంచి రెండు మేక పిల్లలు జన్మించడం సాధారణంగా చూస్తాం...మూడు ఆపై జన్మించడం చాలా అరుదు. కానీ ఈమేక గతంలో 3 పిల్లలకు జన్మనివ్వగా ఈసారి ఏకంగా 7 పిల్లలకు జన్మనిచ్చింది. ఈ అరుదైన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో చోటు చేసుకుంది. రైతు రేఖ వెంకన్నను చెందిన మేక ఏడు పిల్లలకు జన్మనిచ్చింది. అన్నీ పిల్లలు ఆరోగ్యంగా ఉన్నాయని ఇన్ని మేకపిల్లలు పుట్టడంతో ఆ రైతు అనందాన్ని వ్యక్తం చేస్తున్నారు .రైతు ఇందులో నాలుగు పోతు పిల్లలు కాగా, మూడు కొదమలు ఉన్నట్లు రైతు తెలిపారు.

## కేజీబీవీలో ఉచిత వైద్య శిబిరం.. మందుల పంపిణీ..

**నవతెలంగాణ-గూడూరు**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి యమున ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు , ఇట్టి శిబిరంలో మొత్తం 41మంది విద్యార్థినులను పరీక్షించి చిన్న చిన్న రుగ్మతలు ఉన్నవారిని గుర్తించి చికిత్స చేసి మందులు అందించారు. తదుపరి పాఠశాలలోని పరిసరాలను , వంటశాలలను, స్టోర్ రూం ను, తరగతి గదులను, డైనింగ్ హాల్ లను పరిశీలించారు, ప్రతి విద్యార్థి వ్యక్తీ గత శుభ్రతను తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ శిబిరంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, వైద్య సిబ్బంది సిహెచ్ ఓ సీతమ్మ సూపర్‌వైజర్ గణేష్ , అరుణ,, హెల్త్ అసిస్టెంట్లు సర్దార్ బాబు,లాలు, ఏఎన్ఎం రజిత, ఆశ సునీత సిబ్బంది పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి: కలెక్టర్

### సీతానాగారం ఆశ్రమ బాలుర పాఠశాల తనిఖీ

**నవతెలంగాణ-గూడూరు**

ఆశ్రమ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు సోమవారం సాయంత్రం మండలంలోని సీతా నాగారం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు పాఠశాలలోని తరగతి గదులను, పరిసరాలను వంట గదులు, టాయిలెట్స్‌ను పరిశీలించారు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారా అని అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు విధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ఈతనిఖీల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగు నాయక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

### కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ...

మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు విధుల్లో ఉన్న డాక్టర్ తో మాట్లాడారు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు పలు గదులను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ ను పరిశీలించారు. విధుల పట్ల జాగ్రత్త గా ఉండాలని సూచించారు.

## బదిలీ అయిన సెకండరీ గ్రేడ్ టీచర్లందరిని విడుదల చేయాలి

### ఖాళీలలో తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించాలి

### టీజీ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

**నవతెలంగాణ-తొర్రూరు**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్న తెలంగాణ సర్కార్ తమ మాట నిలుపుకోవాలని టీజీ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ టీజీ లో ఎక్కడా బదిలీ అయిన సెకండరీ గ్రేడ్ టీచర్స్ అందరిని విడుదల చేయాలని, కొత్త పాఠశాలలకు పంపించాలని, ఖాళీగా ఉన్న పోస్టులలో కొత్త నియామకాలు జరిగే వరకు తాత్కాలిక ఉపాధ్యాయులను(విద్యా వాలంటీర్లను) వెంటనే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల, పాఠశాలల రేషనలైజేషన్ ఉండదని చెప్పిన అధికారులు ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్ సమయంలో హఠాత్తుగా పాత నిబంధనలు, జీవో నంబర్ 17 ముందుకు తెచ్చి ఇంటర్నల్ రేషనలైజేషన్ ప్రక్రియ షురూ చేయడం అసంబద్ధమైన చర్య అని అన్నారు. దీన్ని టీజీ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున మౌలిక సదుపాయాలు కల్పించి, అవసరమైన మేరకు ఉపాధ్యాయ నియామకాలు వెంటనే చేపట్టి పాఠశాలల్లో ఎక్కువమంది విద్యార్థుల ఎన్రోల్మెంట్, నిలుపుదలకు ప్రయత్నించాలని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని , ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని, ఈ విద్యా సంవత్సరాన్ని కూడా గతంలో లాగా ఆటంకపరచడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**నవతెలంగాణ- దంతాలపల్లి**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం మండల వైద్యాధికారి బాద చైతన్య ను వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుజాత, స్టాఫ్ నర్స్ స్వప్నరాణి, డీఈఓ వినోద్, అన్వేష్, మహేశ్వరి, ఏఎన్ఎం కళావతి, రెహమాన్, సరితలు పాల్గొన్నారు.

## మరిపెడ పీహెచ్‌సీలో...

**నవతెలంగాణ-మరిపెడ**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి కేక్ కట్ చేయగా ఆసుపత్రి సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైద్యులను సత్కరించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుదర్శన్, టౌన్ ఏఎన్ఎం సరళ దేవి, కమ్యూనిటీ మెడికల్ ఆఫీసర్ శాంతకుమారి, కృష్ణ, ఫార్మసిస్ట్ సోములు, ఆస్పత్రి సిబ్బంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం | జులై 02, 2024 | www.navatelangana.com

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగిన పరిష్కరించాలి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**నవతెలంగాణ-ములుగు**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (29 ), కోర్టు కేసుకు సంబంధించినవి(5), ఉద్యోగాల కొరకు (6) ఇతర శాఖలకు సంబంధించినవి (23) మొత్తం (63) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్‌జీతో కలిసి స్వీకరించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని, అర్జిదారులు కార్యాలయాలకు తరుచుగా రాకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కొన్ని అర్జీలను వెంటనే కలెక్టర్



పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డిడబ్ల్యుఓ స్వర్ణలత లీనినా, ఎల్డిఎం రాజ్ కుమార్, సిపిఓ ప్రకాష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల పాలనా.. ప్రత్యేకాధికారుల పాలనా..?

**నేటితో ముగియనున్న జెడ్పీ, మండల అధ్యక్షుల పదవి కాలం**

**రుణమాఫీ పూర్తి చేశాకనే అంటూ ప్రచారం**

**ఇప్పటికే గ్రామాల్లో ప్రత్యేక పాలన**

**నవతెలంగాణ-తాడ్వాయి**

జెడ్పీ, మండల అధ్యక్ష పదవీకాలం నేటితో ముగియనుంది. వాటికి ఇప్పట్లో ఎన్నికలు జరపడం సాధ్యంకాదు. ఎందుకంటే ముందుగా రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉంది. అయితే ఇప్పటికే సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో నాలుగు నెలలుగా ప్రత్యేక పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జెడ్పీ, మండల అధ్యక్షుల పదవి కాలాన్ని పొడగిస్తుందా.? లేక వాటి స్థానంలో ప్రత్యేకాధికారులను నియమిస్తుందా అనేది చర్చనీయంగా మారింది.

### ఒక్క రోజుల్లోనే..

మండలంలో మొత్తం 18గ్రామపంచాయతీలు ఉండగా, సర్పంచ్‌ల పదవీకాలం గత ఫిబ్రవరి 2న ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించారు. జులై 3న మండల పరిషత్ అధ్యక్షుల పదవికాలం, జులై 4న జిల్లా పరిషత్ సభ్యుల పదవీకాలం ముగియనుంది. అయితే ప్రభుత్వం ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ.2లక్షల రైతు ఋణాలు మాఫీ చేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆగస్టు 15నాటికి రుణాలు మాఫీచేసి, అక్టోబర్‌లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రచారం సాగుతోంది. ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపాల్సి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2015లో పంచాయతీ ప్రాదేశిక రిజర్వేషన్లు పదేళ్ల వర్తించేలా




అప్పట్లో చట్టం చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రద్దు చేసి కొత్తగా తమకు అనుకూలంగా రిజర్వేషన్లు రూపొందిస్తుందా.? లేక గత ప్రభుత్వం ఆనాడు చేసిన విధంగానే కొనసాగిస్తోందా.? అనేది వేచి చూడాల్సిందే.

### కొనసాగిస్తారనే ఆశ..

మరో ఒక్క రోజుతో ముగియనున్న జెడ్పీ, మండల అధ్యక్ష పదవీకాలాన్ని మరికొన్ని నెలల పాటు పొడగించే అవకాశం ఉందని పలువురు జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు ఆశ పడుతున్నారు. కానీ గతంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియగానే ప్రభుత్వం వెంటనే ప్రత్యేక అధికారులను నియమించింది. రికార్డులను స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు వీరికి కూడా అదేవిధమైన అవకాశాలు ఇస్తుందా.? లేక మరికొన్ని నెలలపాటు పొగిస్తుందా.? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వీరికి పదవీకాలం పొడిగిస్తే సర్పంచ్‌లుగా పని చేసిన వారి నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# రైతుల సలహాలు పరిగణలోకి తీసుకుంటాం





**డీఎస్ఓఎం సర్దార్‌సింగ్**

**నవ తెలంగాణ-గోవిందరావుపేట**

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం అమలు విధానంపై రైతుల సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా సహకార అధికారి ఎం సర్దార్‌సింగ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అధ్యక్షతన రైతు భరోసాపై రైతుల సలహాలు సూచనలు అనే అంశంపై అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్దార్‌సింగ్ హాజరై మాట్లాడారు. రైతుల కోసం అమలు చేయనున్న రైతు భరోసా పథకంపై రైతుల సలహాలు సూచనలను మినిట్స్‌లో రూపొందించి పంపిస్తామని తెలిపారు. హాజరైన రైతులు ఒక్కరుగా తమ అభిప్రాయాన్ని వేదిక ముందు తెలపాలని సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి కే జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల మనసులో ఉన్న అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవించి పథకాన్ని అమలు చేసేందుకు మార్గదర్శకాలను రూపొందించుకునేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రతి రైతు తమ అభిప్రాయాన్ని నిర్భయంగా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేశారు.కొందరు రైతులు 7: 20 ఎకరాలకు ఇవ్వాలని మరికొందరు మాగాని 5 ఎకరాల మెట్టకు 5 ఎకరాలు ఇవ్వాలని అభిప్రాయాలు వెలిబుచ్చారు. క్వింటాకు ప్రభుత్వ మద్దతు ధరతో పాటు మరికొంత బోనస్ కలిపి క్వింటాలకు రూ.3000 చెల్లించినట్లయితే ఎలాంటి రైతు భరోసా అవసరం లేదని, పండించే రైతుకు లాభం చేకూరుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పట్టా లేని వారికి పహాణీలపై పంట రుణాలు ఇవ్వాలని కోరారు. అసైన్డ్ భూమికి సైతం రైతుభరోసా అందేలా చర్యలు చేపట్టాలని సభ వేదిక ముందు సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో తిరుపతి, డైరెక్టర్లు, ఏఈఓలు రైతులు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాల తోడ్పాటుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

**ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన అధ్యాపకులు**

**నవతెలంగాణ-నెక్కొండ**

ప్రభుత్వ విద్యారంగ సంస్థల మనుగడను కాపాడుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ సంస్థలను ప్రోత్సహించాలని నెక్కొండ ఎస్సై మహేందర్ అన్నారు. నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కోసం కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను దష్టిలో పెట్టుకొని రవాణా సౌకర్యార్థం కొరకు ప్రిన్సిపాల్ , అధ్యాపక, అధ్యాపకేతర బందం సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత బస్సు సౌకర్యం ప్రిన్సిపల్, అధ్యాపక బందంతో కలిసి సోమవారం ఎస్సై ప్రారంభించారు. స్థానిక హాస్టల్లో నుండి కళాశాలకు రావడానికి ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ ఇమ్మడి కరుణ శ్రీ చెప్పారు. ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్కు దీటుగా విద్యార్థులకు సౌకర్యాలతో పాటు మెరుగైన విద్యను అందించబడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఈ. కరుణశ్రీ, అధ్యాపక బందం చందా రమణాకర్, ప్రభాకర్, సంపత్, రంజిత్ కుమార్, ఆనందం, కీర్తి, భీమేందర్, శ్రీలత భిక్షపతి, లక్ష్మణ్, రాజు ,బాబు అధ్యాపకేతర బందం ఉపేందర్ సుభాష్, స్వర్ణ, రాజు, నాగేశ్వరావు, గ్రామ కార్యదర్శి సధానందం, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రణయ్ కుమార్ ఎస్టి హాస్టల్ వార్డెన్ హాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల మహా జాతర సభ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మాదిగల మహా జాతర సభ, ఈదుమూడి సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి ఈరెల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల కుమార్ సోమవారం పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర 'మాదిగల మహా జాతర సభ కర పత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30ఏండ్లుగా జరుగుతుందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఏ,బీ,సీ,డీ వర్గీకరణ చేస్తామన్న బీజేపీ పార్టీ ఎందుకు జ్యాపం చేస్తుందని ప్రశ్నించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను కులాల నిష్పత్తి ప్రకారం విభజించే అధికారం రాష్ట్రాలకు కట్టబెడుతూ చట్టం తీసుకురావాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 7న ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలో "మాదిగ రాజకీయ పోరాట సమితి" వ్యవస్థాపకులు " బీఎస్. రమేష్‌కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల మహా జాతర సభను మాదిగ, మాదిగ ఉపకులలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎలికట్టె ప్రభాకర్, రాడపాక యాకయ్య, దుబ్బ అంజయ్య ఎల్లయ్య, గడ్డం విజయ్‌కుమార్, గబ్బెట భాస్కర్ పాల్గొన్నారు.

## చార్టర్డ్ అకౌంట్స్ సేవలను మరింత విస్తృత పరుస్తా

**సిఎ పీవీ.నారాయణరావు**

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవం పురస్కరించుకొని ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా వారి సౌత రన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ నందు పబ్లిక్ అండ్ గవర్నమెంట్ ఫైనాన్సియల్ మేనేజ్ మెంట్ కమిటీ నకు కోఆప్టెడ్ సభ్యులుగా నియమిం పబడ్డారు హనుమకొండ హంటర్ రోడ్డులోని చార్టెడ్ అకౌంట్స్ కార్యాలయంలో ప్రముఖ సీఎ పీవీ నారాయణరావును సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ సిఎ పివి.నారాయణ రావు సేవలను గుర్తిస్తూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా దక్షిణ భారత ప్రాంతీయ మండలి సౌతారన్ ఇండియా రీజినల్ కౌన్సిల్‌లో పబ్లిక్ అండ్ గవర్నమెంట్ ఫైనాన్సియల్ మేనేజ్ మెంట్ కమిటీ కోఆప్టెడ్ సభ్యులుగా 2024-25కి గాను నియమితులైన సందర్భంగా బ్రాంచ్‌లో చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవం సందర్భంగా సన్మానించారు.

# ఆదమరిస్తే.. అంతే సంగతి !

**చస్తేనే పట్టించుకుంటారా ?**

**- వరదకు ధ్వంసమై భయంకరంగా రహదారి**

**- పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు**

**- భయాందోళనలో వాహన చోదకులు**

**- మరమ్మత్తులు చేయించాలని వాహనదారుల వేడుకోలు**

**నవతెలంగాణ-ఖానాపురం**

ఆ రహదారిపై ప్రయాణించాలంటేనే జంకుతున్నారు వాహనచోదకులు. ఆ రోడ్డుపై వాహనం అదుపు తప్పితే యమధర్మరాజు యమపాశంతో ప్రాణాలు తీసుకొని పోవడానికి రెడీగా ఉన్న చందంగా మారింది రహదారి పరిస్థితి. వాహన చోదకులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. రహదారి ధ్వంసమైన స్థానంలోనే మూలమలుపు కావడంతో ప్రయాణికులు ఆదిమరిస్తే అధోగతే.



వివరాల్లోకి వెళితే.. నర్సంపేట నుంచి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారి అశోక్‌నగర్ గ్రామ శివారులో ఏటివాగు సమీపంలో గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరద ప్రవాహానికి రహదారి అంచులో ధ్వంసం కావడంతో పాటు వరద పోటుకు కొట్టుకపోయింది. సంవత్సరాలు గడుస్తున్నా ఆర్అండ్‌బీ అధికారులు రహదారిని కన్నెత్తి చూసిన దాఖలు లేవు. కొత్తగూడానికి వెళ్లడానికి ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఇటీవల ఆటో ప్రమాదం సైతం జరిగినట్లు సమాచారం. రాత్రి వేళలో ప్రయాణించే ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. వరద ప్రవాహానికి కొట్టుకపోయిన రహదారిని ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మత్తులు చేయించకపోవడం పట్ల ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పలు దఫాలు సంబంధిత అధికారులకు స్థానికులు, ప్రయాణికులు సమాచారం అందించినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం గమనర్హం. సామాన్య ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతే తప్ప చలించే పరిస్థితిలో ఆర్అండ్‌బీ అధికారులు లేనట్లు ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు సైతం రహదారి వెంట ఏర్పాటు చేయకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. రానున్నది వర్షాకాలం కావడంతో వరద ప్రవాహానికి పూర్తిస్థాయిలో రహదారి కొట్టుకపోక మునుపే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే రహదారి మరమ్మత్తులు చేయించి ప్రయాణికుల ప్రాణానికి అడ్డుకట్ట వేసి అండగా నిలవాలని కోరుతున్నారు.

### అధికారులకు సమాచారం అందించాం : ఎల్జి శ్రీనివాస్ (కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు)



వరద పోటుకు రోడ్డు ధ్వంసం అయిందని, ప్రయాణికులకు ప్రమాదాలు వాటిల్లుతాయని ఆర్ అండ్‌బీ అధికారులకు సమాచారం అందించాం. రహదారిని మరమ్మత్తు చేయాలని కోరాం. కానీ అధికారుల నుండి ఎటువంటి స్పందన లేదు. పెద్ద ప్రమాదాలు జరుగకు ముందే అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపించి ప్రయాణికులకు అండగా నిలవాలి.

## చెరుపల్లిలో వైద్య శిబిరం

**నవతెలంగాణ-మంగపేట**

మండలంలోని చెరుపల్లి గ్రామంలో బుధవారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్టీ, ఎస్సీ కాలనీలలో ఇంటింటికీ తిరిగి జ్వర పీడితుల వివరాలు సేకరించినట్లు వైద్యాధికారినీ వైశాలి తెలిపారు. శిబిరానికి హాజరైన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే



వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరమని గ్రామస్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మమత, ఆశా కార్యకర్తలు చంద్రవాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# దర్జాగా ఉప కాల్వ కబ్జా

**- తోటి రైతు భూమి సైతం**

**ఆక్రమించి అక్రమంగా పట్టా పొందిన వైనం**

**- ఇదేంటని అడిగితే దాడులు, దౌర్జన్యం**

**- పట్టా పాస్ బుక్ రద్దు చేయాలని రైతుల డిమాండ్**

**నవతెలంగాణ-పర్వతగిరి**

దర్జాగా ఎస్సారెస్పీ కాల్వను కబ్జా చేశారు. అడ్డుగా ఇళ్లు నిర్మించి రాకపోకలు నిలిపివేశారు. అలాగే పక్కనే ఉన్న మరో రైతు భూమిని సైతం ఆక్రమించి, కబ్జా చేసిన కాల్వతో సహా అక్రమంగా పట్టాపాస్ బుక్ సష్టించి 10విడతలుగా రైతుబంధు సొమ్ము కాజేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్ గ్రామ నుంచి ఇస్లావత్ తండా గ్రామానికి వెళ్లే దారిలో సర్వే నంబర్ 443, 444, 446గల భూమిలో ఎస్సారెస్పీ ఉపకాల్వను 25ఏళ్ల క్రితం నిర్మించారు. బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించి సంబంధిత శాఖల అధికారులు భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో ఇస్లావత్ హస్లీ కాల్వ పక్కనే భూమిని కొనుగోలు చేసి సాగు చేస్తున్నారు. హస్లీ భూమి పక్కనే ఇస్లావత్ వాల్యకు ఒక ఎకరం పది గుంటల భూమి ఉంది. అందులో ఉన్న భారీ వక్షాలను తొలగించేశారు.



అయితే ధరణి పుణ్యమా అని కొనుగోలు చేసిన భూమితో పాటు ఇస్లావత్ వాల్యకు చెందిన భూమిని, ఎస్సారెస్పీ ఉప కాల్వ భూమిని తన పేర అక్రమంగా పట్టా చేయించుకున్నారు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా ఇస్తున్న రైతుబంధు సొమ్ము సైతం ఇస్లావత్ హస్లీ అక్రమంగా నొక్కేస్తుంది. ఈ సందర్భంగా ఇస్లావత్ వాల్య తన భూమిలో సాగు చేసేందుకు వెళ్లగా హస్లీ కుటుంబ సభ్యులు ఇస్లావత్ లుంబా, అతని కుమారులు ఇస్లావత్ బాలు, వెంకన్న కోడళ్లు సునీత, ఉమారాణి దాడికి పాల్పడ్డారు. కాల్వపై నుంచి వెళ్లేందుకు సైతం దారి లేక మొత్తం దున్నేశారు. ఇదే విషయాన్ని స్థానిక ఎస్సైకి బాధిత రైతు వాల్య తెలుపగా భూ సంబంధిత సమస్యలకు తహసీల్దార్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయానికి వాల్య వెళ్లి ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఎస్సారెస్పీ ఉపకాల్వను కబ్జా చేసిన ఇస్లావత్ హస్లీతో పాటు కుటుంబ సభ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు. అక్రమంగా పొందిన పట్టా పాస్ బుక్ ను రద్దు చేసి, 10 విడతలుగా రైతు బంధు సొమ్ము కాజేసిన నగదును రెవెన్యూ యాక్ట్ ప్రకారం రికవరీ చేయాలని తోటి రైతులు కోరుతున్నారు. ఇదే విషయంపై మండల ఐబీ ఏఈ ప్రశాంత్‌ను విలేకరులు ఫోన్‌లో సంప్రదించగా కాల్వ కబ్జా చేసినట్లు సమాచారం ఉందని, ప్రస్తుతం తాను సెలవులో ఉన్నానని చెప్పారు.

### అక్రమ పట్టాను రద్దు చేయాలి : వాల్య (బాధిత రైతు)

25ఏళ్ల క్రితం ఎస్సారెస్పీ ఉపకాల్వ కింద నా భూమి ఇచ్చా. సర్వే నంబర్ 444, 446లో ఒక ఎకరం పది గుంటల భూమి ఉండగా కాల్వకు పోగా మిగిలిన ఎకరం భూమి కబ్జాకు గురైంది. కాల్వ భూమితో పాటు నా సొంత జాగా సైతం ఆక్రమించి అక్రమంగా పట్టా చేసుకున్నారు. ఇదేంటని అడిగితే హస్లీ కుటుంబ సభ్యులు దాడికి పాల్పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి అక్రమ పట్టాను రద్దు చేసి నాకు న్యాయం చేయాలి.

**సమ్మక్క-సారలమ్మ ములుగు...**

## జిల్లా పేరు మార్చేందుకు అభ్యంతరాల స్వీకరణ

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**నవతెలంగాణ-ములుగు**



రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రతిపాదనల మేరకు సమ్మక్క- సారలమ్మ ములుగు జిల్లాగా, జిల్లా పేరు మార్చుటకు అభ్యం తరాల స్వీకరణకు నోటీస్ ను విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం తెలిపారు. జిల్లా పేరును సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా మారుస్తూ పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరిగిందని జిల్లా పేరు మార్చడం పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే బుదవారం గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే గ్రామ సభల ద్వారా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలో లిఖిత పూర్వకంగా తెలియజేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

**సాంకేతిక సమస్యల వల్లే**

**మల్లంపల్లి మండల ఏర్పాటు ఆలస్యం**

కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మల్లంపల్లి మండల ఏర్పాటుకు ఆలస్యం అవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయడానికి శాయంపేట మండలంలోని కొన్ని గ్రామాలు అభ్యంతరాలు తెలపడంతో మండల ఏర్పాటు ఆలస్యం అవుతుందన్నారు. ములుగు మున్సిపాలిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బండారుపల్లి, జీవంతరావుపల్లి జీపీలను విలీనం చేస్తూ మున్సిపాలిటీ ఏర్పాటు చేయాల్సి ఉందని, ఈ ఫైల్ గవర్నర్ వద్ద ఉందనితెలిపారు.ఈ సమస్యలపై ఉన్నత అధికారుల దష్టికి, స్థానిక మంత్రి దష్టికి తీసుకువెళ్లనున్నట్టు పేర్కొన్నారు.



## ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్ల సరుకుల పరిశీలన

**నవతెలంగాణ-ములుగు**

ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లకు అందించే సరుకులను ఏటునాగారం ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు నిత్యవసర సరుకుల నాణ్యత ప్రమాణాలను సోమవారం మధ్యాహ్నం ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గిరిజన భవన్‌లో ఏటిడబ్ల్యుఓ దేశిరామ్ పరిశీలించారు. అనంతరం ఆ ఆహార పదార్థాలను హాస్టళ్లకు పంపిణీ చేయాలని ములుగు జిసిసి మేనేజర్ సమ్మయ్యకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వేణుగోపాల్, హెచ్‌డబ్ల్యుఓ ఓదెమ్మ పాల్గొన్నారు.

## నేడు రైతు భరోసా పథకంపై సమావేశం

**పీఏసీఎస్ సంఘం కార్యదర్శి స్వాతి**

**నవతెలంగాణ-తాడ్వాయి**



మండలంలోని రైతులకు రైతు భరోసా పథకం గురించి సలహాలు సూచనలు అందజేసేందుకు నేడు మంగళవారం స్పెషల్ జనరల్ బాడీ మీటింగ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ కార్యాలయంలో నిర్వహించబడుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ కార్యదర్శి స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రైతు భరోసా పథకం అమలు గురించి రైతుల నుండి ఏమైనా సూచనలు సలహాలు అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు.మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## రేపు పీఏసీఎస్ ఆధ్వర్యంలో సమావేశం

**నవతెలంగాణ-మంగపేట**

మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఈ నెల 3న వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సహకారసంఘం చైర్మన్ తోట రమేష్, సిఈఓ జగన్నాథ రావులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకంకు రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకోవటం గురించి ఆత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రైతు వేదిక వద్ద 3వ తేదీన మధ్యాహ్నం 2:30 గంటలకు సమావేశానికి సహకార సంఘ సభ్యులు, మండలంలోని రైతులు తప్పక హాజరు కావాలని వారు కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | జులై 02, 2024 | www.navatelangana.com

## మరిపెడ ఇన్‌ఛార్జ్ ఎంపీడీవోగా రామారావు

**నవతెలంగాణ-మరిపెడ**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఇన్‌ఛార్జ్ ఎంపీడీవోగా మూర్తి రామారావు బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఆయన ఎంపీడీవో కార్యాలయానికి మొదటిసారిగా విధులకు హాజరయ్యారు. రామారావు భద్రాది కొత్తగూడెం జిల్లాలో లక్ష్మీదేవిపల్లి సూపరింటెండెంట్‌గా పనిచేశారు అక్కడి నుండి ప్రమోషన్ లో ఆళ్లపల్లిలో ఎంపీడీవోగా పనిచేయగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆయన చిన్న గూడూరు ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. మరిపెడ ఎంపీడీవోగా పనిచేస్తున్న జి.రేవతి సెలవుల్లో వెళ్లడంతో ఆయన మరిపెడ ఇన్‌ఛార్జ్‌ఎంపీడీవోగా జిల్లా అధికారులు నియమించినట్లు తెలిపారు.

### శుభాకాంక్షలు తెలిపిన కార్యదర్శులు...

ఇన్‌ఛార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఎం.రామారావుకు పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పంచాయతీ కార్యదర్శులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల యూనియన్ జిల్లా కన్వీనర్ దొంతూ లెనిన్, నాయకులు రామోజీ, సుమలత, విక్రం వెంకన్న, మంజుల, సుధాకర్, ఉమేష్, ప్రణయ్, ఈజీఎస్ టిఏ సంతోష్, తదితరులు ఉన్నారు.

## దళితుడైన నా భూమిని ఆక్రమిస్తున్నారు..

### కలెక్టర్‌కు ఈసంపల్లి చంద్రయ్య విజ్ఞప్తి

### గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు

**నవతెలంగాణ-ఇనుగుర్తి**



మండల కేంద్రంలోని శివారు చెట్ల ముప్పారం రహదారిలో సర్వే నెం.292లో మూడు ఎకరాల పట్టా కలిగిన సొంత భూమిని దున్నుకొని వికలాంగుడిని అయిన కుటుం బాన్ని పోషిస్తున్నా. ఈక్రమంలో అక్రమంగా నా భూమిపై మాజీ జవాన్ శీలం మధుసూదన్ రెడ్డి నా భూమిని ఆక్రమించి కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్నాడని సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేశామని ఈసంపల్లి చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ వ్యవసాయ పనులు చేసుకుంటున్న క్రమంలో చెట్టు మీద నుంచి పడిపోవడం వలన వికలాంగుడిని అయిపోయానని, ఆ క్రమంలో పిల్లలు చిన్నవారూ అవ్వడం వలన వ్యవసాయ పనులకు పోకుండా భూమిని చదును చేయకుండా ఉంచానని అన్నారు. ఆరోగ్యం మెరుగు అవడంతో గత నాలుగు సంవత్సరముల నుండి సర్వే నేం.292 లోని మూడు ఎకరాల భూమిని దున్నుకుంటున్న క్రమంలో శీలం మధుసూదన్ రెడ్డి అనే మాజీ జవాన్ నా భూమిపై దౌర్జన్యంగా వ్యవహరిస్తూ తమకు ప్రభుత్వం భూమిని ఇచ్చిందని, నా భూమిని అక్రమంగా దోచుకోవాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పదేపదే ఇలా చేయడంతో కేసముద్రం మండలం అప్పటి తహసిల్దార్ ఆదేశానుసారం నా భూమిపై టీ పాన్ చెల్లించి రైతుల సమక్షంలో సర్వే చేయడంతో సర్వేలో ఇసంపల్లి చంద్రయ్య పేరున ఉందని నిర్ధారించారు. అట్టి భూమి పంచనామ పత్రాన్ని మండలం ఎమ్మార్వో ఇచ్చారన్నారు. కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉందన్నారు. గ్రామ పెద్ద మనుషుల ఆధ్వర్యంలో పత్రాలను చూపించిన కాని శీలం మధుసూదన్‌రెడ్డి వ్యక్తికి సర్వే నెంబర్.288లో ఐదు ఎకరాల పట్టా భూమి మండలంలోని కోమటిపల్లి రోడ్డు ప్రక్కన ఉందని మండల సర్వేయర్ చెప్పారు. అయినా నా భూమి లోకి వెళ్లకుండా సర్వే నెంబర్ తప్పు పడ్డదని భూమిని చదును చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తూ, దళితుడైన, వికలాంగుడైన తను మా కుటుంబాన్ని దుర్భాషలాడుతూ మీ దళితులకు భూమి ఎందుకని, మేము ఏది చెప్తే అదే జరుగుతుందని ఎగతాళి చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ప్రాణ హాని ఉందని మీడియా మిత్రులతో తక్షణమే వారికి న్యాయం జరిగేలా అధికారులు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 4న జిల్లా స్థాయి కిడ్స్ అథ్లెటిక్ ఎంపికలు

**నవతెలంగాణ-మహబూబాబాద్**

హైదరాబాదులోని గచ్చిబౌలి గోపీచంద్ అకాడమీలో జూలై 7న నిర్వహించే రాష్ట్రస్థాయి కిడ్స్ క్రీడా పోటీలకు ఈనెల 4వ తేదీన మహబూబాబాద్ లో క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాస నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 4న ఉదయం అండర్-8 అండర్-10, అండర్-12 లోపు బాల బాలికలకు 50 మీటర్లు, 100 మీటర్లు బ్రాడ్ జంప్, 300 400 మీటర్లలో లాంగ్ జంప్ నిర్వహిస్తామని తెలిపారు ఈ క్రీడాకారులు క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు గాను మున్సిపాలిటీ నుండి డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకొని రావాలని, ఇందులో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయిలో 7న జరిగే క్రీడా పోటీలకు పంపిస్తామని తెలిపారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నవతెలంగాణ-గార్ల**

స్థానిక డిగ్రీ కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నర్సమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్-1, తెలుగు-1, కంప్యూటర్ అప్లికేషన్‌లో ఒకటి చొప్పున ఈ నెల 3వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు స్థానిక డిగ్రీ కళాశాలలో అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత సబ్జెక్ట్ లలో మాస్టర్ డిగ్రీలో జనరల్, బీసీ కెటగిరి అభ్యర్థులకు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం ఉండాలని, పిహెచ్‌డి, నెట్, సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## వన మహోత్సవంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి: ఎంపీపీ







**నవతెలంగాణ-పెద్దవంగర:**

తెలంగాణ వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, ఎంపీడీవో వేణుమాధవ్‌లు అన్నారు. సోమవారం మండలంలోని చిన్నవంగర గ్రామంలో నిర్వహించిన తెలంగాణ వన మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ మొక్కల తోనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన తెలంగాణ వన మహోత్సవ కార్యక్రమంలో పలువురు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి, నాయకులు జలగం శేఖర్, జలగం వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి గీతా, టీఏ యాకయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**నెల్లికుదురు:**

మండలంలోని వివిధ గ్రామాలలో వన మ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, ఎంపీడీవో బాలరాజు, ఎంపీఓ బండారు పార్థసారథి, ఏపీ వో మాధవి, ఏపిఎం వరదయ్యలు. తెలిపారు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కొచ్చర్ల వెంకటేశ్వర్లతో కలిసి వన మహెూత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను బ్రతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులతో కలిసి వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారమన్నారు ఈ కార్యక్రమంలో సీసీలు మహేందర్, సురేష్, రామానుజన్, పద్మ, వెంకన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాగమణి, వివోఏలు సరిత, స్వప్న, నాసిహత్ బేగం, కారోబార్ రవి రమేష్ ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**గార్ల:**

సమస్త మానవుడి మనుగడకు జీవానాధరమైన చెట్ల ను ప్రతి ఒక్కరూ నాటి భావితరాలకు ప్రాణవాయువును అందించాలని జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్‌లు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమంలో స్థానిక ఫిల్టర్ బెడ్ లో గ్రామ పంచాయతీ అధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సూచించారు. అనంతరం మసీద్ సెంటర్ లోని ప్రభుత్వ పాఠశాల, స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్, ఎంపీవో రజని, కో- ఆప్షన్ సభ్యులు ఖదీర్, ఎపీవో సృజన్ స్వరూప్, పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

**కేసముద్రం రూరల్:**

కేసముద్రం మండలం అమీనాపురం గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ అంబటి లక్ష్మి, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్యలు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అంబటి లక్ష్మి మాట్లాడుతూ భూమి వేడి తగ్గాలన్న, సకాలంలో వర్షాలు కురవాలన్న ప్రతి వ్యక్తి మొక్కలను పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, సామ సుధాకర్‌రెడ్డి, లింగాల నేతాజీ, జన్ను కట్టయ్య, పోతుల రవి, ఇనుముల కరుణాకర్, కుక్క ముడి సురేష్, జన్ను శ్రీను, ఆశా వర్కర్స్ కళ్లెం. సీనమ్మ, సోమారపు మహేశ్వరి, మహిళలు పాల్గొన్నారు.

**గూడూరు:**

గూడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ కాప్షన్ నెంబర్ ఎండి కాసిం, గూడూరు ఎంపీటీసీ కత్తి స్వామి పాల్గొని మొక్కలు నాటారు తదుపరి మరిమిట్ట గ్రామపంచాయతీలో కూడా వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌శ్వేత, ఎంపీడీవో వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నెల్లికుదురు:**

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతిమొక్కను బ్రతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బ్రాహ్మణ కొత్తపెల్లి రావిరాల గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ కోడి చింతల రాజు, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్‌లు అన్నారు సోమవారం బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్వినితో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు బ్రతికించుకుంటే పెద్దగా అవుతాయని అవి వక్షంలో మారి మానవ మనుగడకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్లేశం, భిక్షం రాములు, బి.రవి యాకన్న అంగన్‌వాడీ టీచర్ డి.కవిత ఎం.కవిత ఫీల్డ్ అసిస్టెంట్ రవి, ఆశా వర్కర్ రేణుక, వివో ఎ.ఉష యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## 75 మంది ఉపాధ్యాయుల బదిలీ.. 64 మంది విధుల్లో..

**ఎంఈఓ గుగులోతు రాము**



**నవతెలంగాణ-నెల్లికుదురు**

ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా నెల్లికుదురు మండలం నుండి 75 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారని 64 మంది మండలానికి విధులకు హాజరయ్యారని సోమవారం ఎంఈఓ గుగులోతు రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా సోమవారం మండలం లోని వివిధ గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 75 మంది వేరే పాఠశాలలకు బదిలీ అయి వెళ్లారు. 64 మంది ఉపాధ్యాయులు నెల్లికుదురు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో సోమవారం విధుల్లో చేరారని తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**నవతెలంగాణ-మహబూబాబాద్**

నర్సరీ యజమానులు నర్సరీ చట్టం ప్రకారం ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి జినుగు మరియమ్మ ఆదేశించారు. సోమవారం మహబూబాబాద్ మండలంలో శ్రీనందన నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. నర్సరీ చట్టం ప్రకారం నాణ్యమైన మిరప విత్తనాల మొక్కలు ఉత్పత్తి చేసి రైతులకు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి ఎ.విష్ణు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | జులై 02, 2024 | www.navatelangana.com

## కవితోత్సవంలో మాన్యపు భుజేందర్‌కు సన్మానం



**నవతెలంగాణ-పాలకుర్తి**
కవితోత్సవంలో బమ్మెర వాసికి అపూర్వమైన గౌరవం దక్కింది. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 136వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ కవి సమ్మేళనంలో మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు, కవి, కళాకారుడు మాన్యపు భుజేందర్ పాల్గొని అనే కవితా పఠనం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెరసం రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ సలహాదారులు నాళేశ్వరం శంకరం, అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, వేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి .ఈశ్వరి భూషణం. చిట్టే లలిత. శ్రీశ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి తదితరులు మాన్యపు భుజేందర్ ను ఘన సన్మానం చేశారు.

ఈ సందర్భంగా బుజేందర్ మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదిక రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలలో సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న దేశంలోనే అతిపెద్ద సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదికేనని అన్నారు.శ్రీ శ్రీ కళావేదిక నిర్వాహకులకుఅభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

### లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**
డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలియన్ ఆధ్వర్యం లో పలువురు వైద్యులను ఘ నంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు గాదె నరసింహులు, ప్రతినిధి రంగరాజు ప్రవీణ్‌కుమార్ మా ట్లాడుతూ క్లబ్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా డాక్టర్ల పాత్ర చాలా ముఖ్యమైనదని కొనియాడారు. సంజీవని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ గౌ తమ్‌రెడ్డి, వేద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అంజి రెడ్డి, డాక్టర్ తనూజ, డాక్టర్ మౌనికలను సన్మానించారు.అలాగే స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో షుగర్ వ్యాధి నిర్ధారణ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వెర్రి వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారి బిక్షపతి, పిఆర్వోలు ఏనుగు నర్సిరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, క్లబ్ సభ్యులు ఎలికట్టే నరేందర్, మేడ పూర్ణచందర్, దాసరి సుమన్, కాముని శ్రీనివాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి జెడ్పీటీసీ గుడి పరామర్శ

**నవతెలంగాణ-లింగాలఘనపురం**
మండలం లోని కొత్తపల్లి గ్రామంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి అనారోగ్యంతో ఉండగా సోమవారం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ప రామర్శించారు. వారితో పాటుగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొల్లూరి నరసింహులు (శివ), మాజి సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దుసారి గణపతి, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, మాజీ సర్పంచ్ శ్రీపాల్‌రెడ్డి, కాటం కుమార్, సాధం మనోహర్, నిలం మోహన్ తదితరులు ఉన్నారు.

### గోరు బోలి లంబాడీల భాషను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలి

**నవతెలంగాణ-జనగామ**
గోరు బోలి లంబాడీల భాషను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలి అని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజ్మీర స్వామినాయక్ డిమాండ్ చేశారు. లంబాడి భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలని నేడు ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించే తలపెట్టిన గోరు బంజారా జాతీయ సమ్మేళనను విజయవంతం చేసేందుకు జనగామ నుండి సోమవారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సోమవారం రెం డో వార్డ్ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత అధ్యక్షతన ఎల్ హెచ్‌పిఎస్ జెండాను అజ్మీర స్వామినాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌హెచ్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జులై ఒకటో తేదీ నుండి దేశ వ్యాప్త మహోద్యమానికి బంజారాలను సన్నద్ధం చేయడం కోసం ఈ సమ్మేళనం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం జనగామ జిల్లా నుండి వివిధ మండలాల నుండి లంబాడి గిరిజన ఎల్ హెచ్‌పిఎస్ నాయకులు భారీఎత్తున జాతీయ సమ్మేళనం తరలి వెళ్తున్నామని అన్నారు. భారతదేశంలో 15 రాష్ట్రాలలో 20 కోట్ల మంది బంజారాలు వివిధ పేర్లతో పిలువబడుతూ సంస్కృతి సాంప్రదాయం వేషధారణ భాష ఒకటే కలిగి ఉన్నదని కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం లంబాడి బంజారా గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ సీనియర్ నాయకులు ఎంపీటీసీ బానోత్ బిక్షపతి నాయక్, నర్మెట మాజీ జెడ్పిటిసి భూక్య జయరాం నాయక్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అజ్మీర మంగమ్మ , గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ర రాజేందర్ నాయక్, నర్మెట్ట మండలం లోక్యతండ మాజీ సర్పంచ్ లకావత్ కిరణ్ నాయక్, లయన్ రవి నాయక్, సూర్య బండ తండా ఉపసర్పంచ్ కొమురెల్లి నాయక్ అజ్మీరా రమేష్ నాయక్, భూక్యా చందు నాయక్, కేతావత్ మహేష్ నాయక్, గుగులోత్ వెంకటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో డప్పు రవి మృతి

**నవతెలంగాణ-లింగాలఘనపురం**
మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన డప్పు రవి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఏ ప్రజా ఉద్యమం విజయతీరాలకు చేరాలన్నా జనం గుండెలచప్పుడును తన గుండె చప్పుడుగా మలిచి పాటకు పల్లవిగా నిలిచి, నిద్రపోతున్న సమాజాన్ని మేలుకొలిపే డప్పు అలాంటి డప్పు దరువులోదిట్ట నెల్లుట్ల ముద్దుబిడ్డతమ్ముడు డప్పు రవి పట్ల జనగామ శంకర్ తెలంగాణ సాంస్కృతిక సారథి కవి గాయకులు నివాళులర్పించారు.

### మాజీ మంత్రి శ్రీనివాస్ మృతికి నివాళి



**నవతెలంగాణ-శాయంపేట**
మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.శ్రీనివాస్ మృతికి సంతాపం తెలియజేస్తూ సోమ వారం కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు దామర కొండ కొమురయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్ర ద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని, వారి మరణం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారేపల్లి రాజు, రాజేందర్, రేణిగుంట్ల సదానందం, రాజయ్య, ప్రపంచరెడ్డి, ఐలుమల్లయ్య శంకర్, రాజేష్, సారయ్య, రామస్వామి, చిరంజీవి, సాదిక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక మహాజన సభను విజయవంతం చేయాలి



**నవతెలంగాణ-నడికూడ**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ మాదారం ప్రత్యేక మహా జనసభ సమావేశం మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు పిఏసిఎస్ మాదారం సంఘం అధ్యక్షులు నల్లెల లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు బంధు (రైతు భరోసా) పథకము అమలుపై మాదారం సంఘ పరిధిలోని సంఘ సభ్యులు వివిధ గ్రామాల రైతులు పాల్గొని రైతు బంధు (రైతు భరోసా) పథకంపై విధి విధానాల పై చర్చించి తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహకార అధికారులు అలాగే జిల్లా వ్యవసాయ అధికారులు హాజరు కానున్నారని తెలిపారు. సంఘ కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు, రైతులు సకాలంలో హాజరై ఈ మహా జనసభ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పునర్జన్మనిచ్చేది వైద్యులే : ఎంపీ డాక్టర్ కడియం కావ్య







**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**
జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ లక్డికపూల్, హెూటల్ అబోడ్ వెంకటేశ్వర హోటల్ లో ఆదివారం సాయంత్రం ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యుల దినోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారన్నరు. బాధలనుంచి, విపత్తుల నుంచి ప్రాణాన్ని కాపాడే ప్రత్యక్ష దైవాలే డాక్టర్లు అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కొనియాడారు. కరోనా క్లిష్ట సమయంలో తాను వైద్యురాలిగా ప్రజలకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆరోగ్య విపత్తుల కాలంలో వైద్యుల సేవలు త్యాగ పూరితమైనవన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా, తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా మార్చడమే ధ్యేయంగా, కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.కాళీ ప్రసాదరావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జె. విజయ్ రావు, హెూనీ స్టేట్ ఫిన్ కార్యదర్శి డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్, ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

హనుమకొండ యాదవ నగర్ లో బుధవారం మాస్టర్జీ హై స్కూల్ నందు డాక్టర్స్ డేను ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నర్సంపేట ఏరియా మెడికల్ ఆఫీసర్ గుండా రవీందర్ పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలను తెలియపరిచారు. ఆరోగ్యం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి, ప్రతిరోజు వాకింగ్ చేయడం, యోగ వంటి ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. ముఖ్యం గా విద్యార్థులు సరి అయినా పౌష్టిక ఆహారం తీసుకోక పోగా ఇంకా జంక్ ఫుడ్ తినడం వలన ముఖ్యం గా బాలికల లో ఎక్కువ మంది ఎనిమిక్ గా ఉండి చిన్న వయస్సు లోనే జుట్టు రాలడం, తెల్లగా కావడం, మొదలగు వివిధ జబ్బుల పాలు అవుతున్నారు. విద్యార్థులు మంచి ఆహారపు అలవాట్లను చేసుకొని ఆరోగ్యం గా ఉండడానికి తల్లిదండ్రులు, టీచర్లు మార్గ నిర్దేశనం చెయ్యాలి అని సూచించారు. డాక్టర్స్ డే సందర్భం గా కిండర్ గార్టెన్ చిన్నారులు డాక్టర్ వేషధారణ లో పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రాగి వాణి , వైస్ ప్రిన్సిపాల్ కే. శ్రీదేవి. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కక్కెర్ల నాగరాజు, టీచర్లు గుండా అనిత, వీర హనుమాన్ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

### వైద్యవృత్తిపై విద్యార్థుల్లో అవగాహన పెంచాలి

**శాయంపేట** : విద్యార్థులకు డాక్టర్ల వృత్తిపై విషయ పరిజ్ఞానం తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని బిట్స్ స్కూల్ హెచ్ఎం జోసెఫ్ అన్నారు. అంతర్జాతీయ వైద్యుల దినోత్సవంను పురస్కరించుకొని బిట్స్ పాఠశాలలో చిన్నారులకు డాక్టర్ వేషాలు వేయించి తోటి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు అమ్మ అశోక్ కుమారుడు ఒకటవ తరగతి చదువుతున్న అమ్మ నిహాంత్ డాక్టర్ వేషధారణ వేసుకుని తోటి పిల్లలకు స్కెతఫ్ స్కోప్ తో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ డాక్టర్ వత్తి పిల్లలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిహాంత్‌ను హెచ్ఎం జోసెఫ్, క్లాస్ టీచర్ స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు.

## సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

- లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ నాగమల్ల సుధీర్



**నవతెలంగాణ-హసన్‌పర్తి**
సమాజంలో వైద్య వత్తి ఎంతో పవిత్రమైనది లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ నాగమల్ల సుధీర్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయుర్వేదిక్ హాస్పటల్ లో సేవలందిస్తున్న వైద్యులకు సన్మానం జరిగింది. క్లబ్ అధ్యక్షుడు ఇనుముల కపాకర్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బిధాన్ చంద్రరాయ్ వైద్యులు పశ్చిమ బెంగాల్ రెండోవ ముఖ్యమంత్రిగా పనిచేసారని వారి జయంతి, వర్ధంతి రెండు ఒక రోజు రావడం విశేషమన్నారు. డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతి సందర్భంగా భారత దేశ ప్రభుత్వం డాక్టర్స్ డేగా ప్రకటించిందని అప్పటి నుంచి ఈ వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్ర ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ సహజని ఘనంగా సన్మానించారు. తదనంతరం ఆర్ఎంపీ వైద్యులు గౌరిశెట్టి సత్యనారాయణ, దీవి అజిత్ కుమార్, బండారి శేఖర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి శేఖర్, శ్యాం సుందర్, గోపరాజు యాదగిరి, రాజేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## పగిలిన కల్వర్టుల పనులకు మోక్షమెప్పుడో..?

- పట్టణంలో పేరుకుపోయిన చెత్తాచెదారం.
- వరదొస్తే కాలనీవాసులకు గండమే..!
- విధులపై శ్రద్ధలేని శానిటేషన్, జవాన్, సిబ్బంది
- నిర్లక్ష్యంగా అధికారులు - పట్టింపులేని పాలకవర్గం




**నవతెలంగాణ-పరకాల**
పగిలిన కల్వర్టు పనుల మరమ్మతుకు మోక్షం ఎప్పుడో.... అంటూ కాలనీవాసులు గొగోలు పెడుతున్న తిరు పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని పాత ఏటీఎం సెంటర్ గల్లీ, ముదిరాజు వాడకు పోతున్న ఆడిటర్ సత్యనారాయణ ఇంటి ప్రక్కన కల్వర్టు నిర్మించి డ్రైనేజీ వాటర్ పోవుటకు ఏర్పరిస్తే అది కాస్త పగలడంతో కాలనీవాసుల రాకపోకలకు, ద్విచక్ర వాహనాలు ,ఆటోల రాకపోకులకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా ఎప్పుడెము ప్రమాదం జరుగుతుందో అంటూ భయంతో ఇళ్లలోకి వెళ్లాల్సిన దుస్థితి ఉందని స్థానికులు వాపోతున్నారు. కూరగాయల మార్కెట్ కు, ఆసుపత్రులకు, పాఠశాలలకు అనుకూలమైన దారి ఉండడంతో ఎక్కువ రద్దీ పాత ఏటీఎం సెంటర్ నుండి ఎక్కువ వాహనాలు, ప్రజలు తరచుగా పోతూ వస్తుంటారు ఈ సమయంలో ఇళ్ళలోకి వెళ్లే మూలమలుపుకే ఈ కల్వర్టు కుంగి పోయి పలగడంతో వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బంది ఉందనేది లేకపోలేదు. వరదొస్తే కాలనీలకు ముప్పు గండము లేకపోలేదు. పూర్తిగా లోతట్టుగా ముదిరాజ్ కాలనీ ఉండడంతో ప్రధాన రహదారి గుండా లోతట్టు ముంపు ప్రాంతాలకు వరద నీరు రావడంతో ఆ వరద నీరంతా ఈ కల్వర్టు డ్రైనేజీల ద్వారా వరద నీరంతా కాలనీలకు ఆ వరదలో వెళితే ఆ డ్రైనేజీ నీరు వరద నీరులో క్రిమి కీటకాలు పాములు సైతం ఇళ్ళలోకి చేర ప్రమాదం ఉందనే భయంతో కాలనీవాసులు లేకపోలేదు. ఈ కుంగి పగిలిన కల్వర్టు తెలిసిన సానిటేషన్ అధికారులు, జవాను ,మున్సిపాలిటీ సిబ్బంది కాలనీవాసులు అక్కడే పోస్తున్న చెత్తాచెదారాన్ని చూసి అయినా శుభ్రపరచకపోవడం మరి విడ్డూరమే కాక మున్సిపాలిటీ సిబ్బంది ఒంటెద్దు పోకడలకు నిదర్శనంగా మారిందనే వాదనలు లేకపోలేదు. ఆ కాలనీలో పాలకవర్గ నాయకులు , బడా నేతలు ఉన్న ఏమాత్రం పట్టించుకోకపోవడం లో అంతర్యము ఏమిటో అని స్థానికులు వాపోతున్న సంఘటనలు సైతం లేకపోలేదు.

ఈ సంఘటనను పలుమార్లు మున్సిపల్ కమిషనర్ దృష్టికి వచ్చిన, పరిశీలించిన ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని వాదనలు లేకపోలేదు .మునిసిపాలి సిబ్బంది అని నిత్యం ఆ దారి గుండా వెళుతున్న మున్సిపాలిటీ వాహనాలు వెళుతున్న చెత్తను తొలగించకపోవడంలో కాలనీవాసులకు సైతం అంతు చిక్కడం లేదనే వాదనలు లేకపోలేదు .మున్సిపాలిటీ సిబ్బంది ,శానిటేషన్ అధికారులు వారి కనుసైగల్లోనే ఎక్కడ ఎప్పుడు ఎలా పని చేయాలో ఎన్ని గంటలు పనిచేయాలో వారు నిర్ణయం మేరకే పని చేస్తారే తప్ప మిగతా సమయం అంతా ముచ్చట్లకు పరిమితమే తప్ప పని చేసిన మా డ్యూటీ కి వచ్చామా ....చేస్తే ఏంది... చేయకుంటే ఏంది ....మేం మున్సిపాలిటీ సిబ్బంది మీ... మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు ..?మమ్మల్ని ఎవరు ఏమి అడగలేరు ..మేము చేసేది... చేస్తాం అంటూ నిర్లక్ష్యంగా సమాధానాలకే తప్ప పనిలో బాధ్యత కనిపించడం లేదని వాదనలు లేకపోలేదు. పట్టణ మున్సిపాలిటీ రోజు రోజుకి అభివద్ధి చెందుతున్న పాలకవర్గ కబంధ నీడలో అధికారులు తునమూలికలై వారి పనులే తప్ప మున్సిపాలిటీ అభివద్ధిపై ఎలాంటి శ్రద్ధ లేదని వాదనలు లేకపోలేదు. మున్సిపాలిటీ అభివద్ధి అంతా ఒకరిద్దరి సీనియర్ల అధికారుల చేతి ద్వారానే పనులు జరుగుతాయి తప్ప కమిషనర్ ఆదేశించిన పనులు జరగవు అనేది జగమెరిగిన వాదన అని ఆ నోట ఈ నోట లేకపోలేదు.

ఇప్పటికైనా కుంగి పగిలిన కన్వర్ట్ పై పనులు త్వరితగతిన చేయించి కాలనీవాసుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, చెత్తాచెదారం పేరుకు పోకుండా మున్సిపల్ సిబ్బందితే ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు. పాలకవర్గం పట్టణ అభివద్ధికి ఏమాత్రం సహకరించకుండా వారి సొంత పనులకు వారి అభివద్ధికి పెద్ద పీట వేస్తూ రాజకీయాలకే పరిమితం అవుతారే తప్ప పట్టణాభివద్ధికి నోచుకోవడం లేదనే వాదనలు సైతం చర్చించుకున్న సంఘటనలు లేకపోలేదు.

**అధికారులు సిబ్బంది పట్టించుకోకపోవడం బాధాకరం :**

**బండి సమ్మయ్య, కాలనీవాసి**



చాలా రోజుల నుండి కుంగి పగిలిన కల్వర్టుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మురికి కాలువల నీరంతా కల్వర్టు ద్వారా ఇండ్లలోకి చేరి తీవ్రదుర్గంధం వెదజల్లుతుంది .అనునిత్యం మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు ఈ దారిపై వెళుతూ చూస్తున్న ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా బాధాకరం .ఇప్పటికైనా పాలకవర్గం, అధికారులు స్పందించి తొందరగా కల్వర్టు నిర్మాణ పనులు చేస్తే వరదొచ్చిన ,ప్రయాణాలు చేసిన ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు లేకుంటే ప్రమాదాలే.

**కౌన్సిల్ తీర్మానం ద్వారా కల్వర్టు నిర్మాణం చేపడతాం :**

**నరసింహ, మున్సిపల్ కమిషనర్**



పట్టణంలోని పాత ఏటీఎం సెంటర్ సందిలోని ముదిరాజ్ కాలనీలో కుంగి పలికిన కల్వర్టు తో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం విధితమే .రెండు మూడు సార్లు పర్యటించి చెత్తాచెదారం లేకుండా తొలగించాలని సిబ్బందికి చెప్పా.. త్వరలోనే కౌన్సిల్ తీర్మానం ద్వారా కల్వర్టు నిర్మాణం చేపట్టి ఎలాంటి అవంతరాలు జరగకుండా చర్యలు చేపడుతాం.

### ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలి



**నవతెలంగాణ-ధర్మసాగర్**
ధర్మసాగర్ గ్రామ శివారులోని దేవాదుల పైప్ లైన్ సమీపంలోని ప్రభుత్వ భూమి, పోరంబోకు భూములను నిరుపేదలకు పంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంగారపు శ్రీనివాస్ స్థానిక తహశీల్దార్ సదానందం సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శాంతి సాగర్ ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 427/1లో 12 గుంటలు, 428/1లో 0.1 గుంట, అదేవిధంగా పోరంబోకు భూమి సంబంధించి సర్వే నంబర్ 429లో 2 ఎకరాల15 గుంటల భూమి మొత్తం 2 ఎకరాల 28 గుంటల భూమిని నిరుపేదలైన ప్రజలకు ప్రభుత్వం పంచ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ భూమిని కొందరు అక్రమార్కులు జెసిబిలతో చదును చే సి, ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసేందుకు పునుకుంటున్నారని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, వాటికి హద్దులు నాటి కాపాడాలని సూచించారు. వాటిని వెంటనే అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతి సాగర్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పుట్ట దేవయ్య, నాయకులు చిలుక రాజు, కొట్టే ఆంటోని, కొట్టే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



**నవతెలంగాణ-పరకాల**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ సీజనల్ ఈ వర్షకాలం మూడు నెలల కాలం పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చిన్నపిల్లల పట్ల జాగ్రత్తగా తల్లిదండ్రులు ఉండాలని అన్నారు. మరీ ముఖ్యంగా చిన్నపిల్లలకు ఈ వర్షాకాలం సీజన్లో బేకరీ ఫుడ్స్ ,తిను బండారాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .అవసరం మేరకే వేడి పదార్థాలను అందించేలా చూడాలని అన్నారు. ఈ సీజన్లో చిన్న పిల్లలకు ఎక్కువ గా జ్వరం ,మలేరియా, డయేరియా, దగ్గు, జలుబు ,వాంతులు ,విరోచనాలు డెంగ్యూ విష జ్వరాల వచ్చే ప్రమాదం ఉన్నందున చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తమై ఉంటే సీజనల్ వ్యాధుల నుండి మన పిల్లల్ని రక్షించుకునేందుకు అవకాశం మెండుగా ఉంటుందన్నారు. అనవసరపు ఆహార పదార్థాలను అందిస్తే అనారోగ్యానికి గుర్గాక తప్పదని సాధ్యమైనంత మేరకు వేడి ఆహార పదార్థాలను ఇచ్చే విధంగా చూడాలని, ముందస్తుగా ఇండ్లలో వైద్యుల సూచనల మేరకు మెడికల్ కిట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. 24 గంటలు చిన్న పిల్లల ఆరోగ్యానికి వైద్య సేవలో లిటిల్ స్టార్ హాస్పిటల్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.

### లోపియా వ్యాధి నివారణకు చికిత్స చేయించాలి

**నవతెలంగాణ-శాయంపేట**
పశువులకు వస్తున్న లోపియా వ్యాధిని గుర్తించి, వెంటనే చికిత్సలు జరిపించుకొని పశువులను కాపాడుకోవాలని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ సునీల్ రైతులకు సూచించారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మూగజీవాలకు సంక్రమిస్తున్న గా లికుంటు, లోపియా వ్యాధి నివారణకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ సునీల్ పాల్గొని పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ పశు సంపదను కాపాడుకోవడానికి ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రైతులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి, క్షేత్ర సిబ్బంది అక్కల రమేష్, మానస, రవిచందర్, సునీల్, తిరుపతి, గౌస్, ప్రశాంత్, వైద్య సిబ్బంది రమేష్, సారంగం, నవయుగ పాలకవర్గ సభ్యులు రాజయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

### నాగారం మాజీ ఎంపీటీసీ మృతి

**నవతెలంగాణ-హసన్‌పర్తి**
నాగారం మాజీ ఎంపీటీసీ బ్యాందారి సాంబయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. సాంబయ్య అంత్యక్రియలు సోమవారం నాగారం గ్రామంలో కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సాంబయ్య అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, మాజీ జెడ్పిటిసి సుభాష్ గౌడ్, మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్, నాగారం ఎంపీటీసీ గౌరు సుమతి, సీనియర్ నాయకులు కరుణాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుంటి రంజిత్, మాజీ వార్డు మెంబర్లు రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

9

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం జులై 02, 2024 www.navatelangana.com

## గీతా కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-చిట్యాల

తాటిచెట్టు పై నుండి కింద పడి గీతాకార్మికుడికి గాయాలైన సంఘటన మండలంలోని ముచినిపర్తి గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... ముచినిపర్తి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు మూల తిరుపతి(38) వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా కాలు జారి కిందపడ్డాడు. దీంతో అతని కుడికాలుకు, నడుముకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు హన్మకొండలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. బాధిత గీతాకార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, స్థానిక గౌడ సంఘం పెద్దలు కోరారు.



## 'అభిజ్ఞ'కు సత్కారం

నవతెలంగాణ-మహాదేవపూర్

టీజీఎస్ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పిల్లలకు వేసవి సెలవుల సందర్భంగా 'టిజీఎస్ఆర్టిసికి అధిక ఆదాయ మార్గాలు-లక్ష్యం, ఉద్యోగుల, ఉద్యోగుల కుటుంబ సభ్యుల పాత్ర' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన టీజీఎస్ ఆర్టీసీ కండక్టర్ వేల్పుల చంద్రమౌళి కూతురు వేల్పుల అభిజ్ఞ ప్రథమ బహుమతి పొందింది. సోమవారం మంథని డిపో మేనేజర్ రాజశేఖర్, చిరంజీవి కలిసి అభిజ్ఞకు రూ.1000 క్యాష్ అవార్డు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎంజెల్, సూపరిం టెండెంట్ ప్రసన్నకుమార్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, అభిజ్ఞ తల్లిదండ్రులు నాగరాణి-చంద్రమౌళి, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.



## డీఈఓ కార్యాలయంను ఏబీవీపీ ముట్టడి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డీఈవో కార్యాలయం ముట్టడించారు. వరంగల్ విభాగం హాస్టల్స్ కన్వీనర్ గుజ్జుల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యాశాఖ నిర్వీర్యం అయిందన్నారు. పేద విద్యార్థులు కార్పొరేట్ బడికి పోలేక గవర్నమెంట్ బడికి వెళ్తే మౌలిక వసతులు కూడా సరిగా లేవన్నారు. తినే ఆహారం కూడా విషంగా మారి ఫుడ్ పాయిజన్‌కు గురవుతున్నారు. ప్రైవేట్ బడికి వెళ్తే విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. వెంటనే జిల్లాలోని ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోగుల కృష్ణ, జక్కుల సుశాంత్, జూకంటి రవితేజ, బాసవేణి శశి, అయిందాల సన్నీ, కుమ్మరి రంజిత్, వీర గంటి కారుణ్య, నరేష్, హరీష్, నరేష్, రాజు, సంజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఐఎన్‌టీయూసీ మాత్రమే

భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య




నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కార్మిక సంఘాలలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) మాత్రమే కార్మికుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తుందని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య అన్నారు. ఐఎన్‌టియుసి ప్రాతినిధ్య సంఘం అయినప్పటికీ యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో అనేక సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సిఎండిగా బలరాం నాయక్‌ను నియమించడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం, సింగరేణి స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్, డిపెండెంట్ వయోపరిమితిని పెంచడం, వడ్డీలేని గృహ రుణం పై ఆంక్షలు తొలగించడం తదితర వాటి కోసం చేసిన కృషిని వివరించారు. ఐఎన్‌టియుసి పోరాటాలకు ఆకర్షితులై టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ, సెంట్రల్ కమిటీ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో 50మంది అనుచరులతో చేరారు. వారిని ఎమ్మెల్యే కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచి ఇంతకాలం అవుతున్నప్పటికీ కూడా కార్మిక సమస్యలు పరిష్కరించలేదన్నారు. వారికి కార్మిక సమస్యల కన్నా లాభార్జనపై శ్రద్ధ ఉందన్నారు. కార్మిక పక్షపాతి ఐఎన్‌టియుసిలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ నాయకులు వేణుగోపాల్ యాదవ్, సిహెచ్ సదయ్య, రాజేష్ ఠాకూర్, బ్రాంచ్ నాయకులు బి రాములు, మహమ్మద్ అలీమ్, మహిళా అధ్యక్షురాలు శేషరత్నం, అన్ని గనుల ఫిట్ సెక్రటరీలు, అన్ని గనుల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## 'నూతన చట్టాలను అనుసరించాలి'

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపొద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఇబ్బందుల పాలవుతారని అన్నారు. బాలలకు వాహనాలు ఇవ్వొద్దని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు.

## వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లకు శిక్షణ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని జీవీటీసీ కార్యాలయంలో సోమవారం వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు(మైనింగ్, ఎలక్ట్రికల్, మెకాని కల్)కు ఏరియా సేఫ్టీ అధికారి జి ఎల్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారికి స్టాటుటరీ డ్యూటీస్, అవగాహన గురించి శిక్షణ ఇచ్చారు. 24మంది వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు హాజ రయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఓ టు జీఎం వెంకట రామిరెడ్డి, జీవిటీసి మేనేజర్ రామస్‌పాఠక్, అడిషనల్ మేనేజర్ మనోజ్‌కుమార్, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి 65శాతం, రవాణా 94శాతం

ఏరియా జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియా జూన్ నెల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 65%, రవాణా లక్ష్యంలో 94% సాధించడం జరిగిందని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ హబీబ్ హుస్సేన్ వెల్లడించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏరియా లక్ష్యం 3.4 9 లక్షల టన్నులకు 2.28 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి , 3. 4 9 లక్షల టన్నుల రవాణా లక్ష్యానికి 3.28 లక్షల టన్నులు సాధించడం జరిగిందని గణాంకాలు వెల్లడించారు. కేటీకే -1 లక్ష్యం లో 70 శాతం, కే టికె- 5 లక్ష్యంలో 76%, కేటీకే -6 69 శాతం, కే టికె-8 58 శాతం, కే టికె- అండర్ గ్రౌండ్ 68 శాతం, కేటికే ఓసి టు 136 %, ఓసి త్రీ 40 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని వివరాలు తెలిపారు. జూలై మాసానికి యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యం 2.48 లక్షల టన్నులు, ఓసి 2, 3 ఓబీ రిమూవల్ లక్ష్యం 30.00 లక్షల క్యూబిక్ మీటర్లు గా వెల్లడించారు. ఏరియాలో ఉత్పత్తిని పెంచడానికి ఉద్యోగులందరూ సమిష్టిగా కషి చేయాలని, గైర్హాజర్ శాతాన్ని తగ్గించాలని, అందుకు అధికారులు కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని, చాలా పనిగంటలను పెంచడానికి కషి చేయాలని, ఉద్యోగులంతా రక్షణతో కూడిన ఉత్పత్తికి తోడ్పడాలని అధికారులను, కార్మికులను ఆదేశించారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ను వీలైనంత త్వరగా అందించాలని, డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ దరఖాస్తులు వెను వెంటనే పరిశీలిస్తూ, కారుణ్య నియామక పత్రాలను కూడా వెంటనే అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టి. వెంకటరామిరెడ్డి కేటీకే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎస్.జోతి ఎజిఎం, అజ్మీర తుకారాం డిజిఎం (పర్సనల్), సిజే సురేఖ ఫైనాన్స్ మేనేజర్, బి. శ్యాంప్రసాద్ డివై పిఎం తదితరులు పాల్గొన్నారు.

# కౌండిన్య పరపతి సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కౌండిన్య సహకార పరపతి సంఘాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నూతన కమిటీ హాల్‌లో 130 మందితో కూడిన గౌడ పరపతి సంఘం సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం సంక్షేమం కోసం తీసుకోవాల్సిన విధి విధానాలపై చర్చించారు. అనంతరం కమిటీ అధ్యక్షులుగా గాజర్ల అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బాలగోని రమేష్ గౌడ్, కోశాధికారిగా ముత్యాల రాజబాబు గౌడ్, ప్రచార కార్యదర్శిగా మోడం ఉమేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ , ముఖ్య సలహాదారులుగా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూనూరు సురేష్ కుమార్‌గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు కంకటి రాజవీర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ముంజాల రవీందర్‌గౌడ్, శ్రీపతి ప్రభాకర్‌గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, తాటి అశోక్‌గౌడ్, గడ్డం సదానందగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# బస్తా ధాన్యానికే 5కిలోల కోత...

జిల్లా కలెక్టర్, డీఎంకు బాధిత రైతు ఫిర్యాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు



రబీ సీజన్‌లో బస్తా ధాన్యానికే 5కిలోల వరకు కోత విధించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నిండా ముంచారని బాధిత రైతులు కొయ్యూర్, వళ్లెంకుంట గ్రామాలకు చెందిన అయిత భాస్కర్, మెట్టు శంకర్, వేముల పర్వతాలు, ఎడ్ల లింగయ్య, మంథని సీతారామరావు, ముల్కల లక్ష్మయ్య, ముని సీతారామరావు, సంతోషం వీరయ్య, వెన్నపురెడ్డి మల్లయ్య, అయిత సమ్మిరెడ్డి, వేల్పుల లచ్చయ్య, గడ్డం స్వరూప,కొండ అశోక్ తదితరులు ఆరోపించారు. సోమవారం ప్రజావాణిలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డీఎ కు ఫిర్యాదు చేసి వారు మాట్లాడారు. ప్రభుత్వ మద్దతు ధర కోసం మండలంలోని కొయ్యూర్, వళ్లెం కుంట గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించామన్నారు. తరుగు పేరిట కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు బొమ్మ రమేష్ రెడ్డి రైస్ మిల్లర్లతో కుమ్మక్కై బస్తాకు 4 నుంచి 5 కిలోల వరకు భారీగా కోత విధించాడని వాపోయారు. కల్లంలో ధాన్యం తూకం వేసినప్పుడు రాసిన ట్రక్ షీట్‌కు కటింగ్ తరువాత చూపిన ట్రక్ షీట్‌కు పొంతన లేదని అన్నారు. రైస్ మిల్లు వద్ద కోత విధించినట్లుగా ఆన్‌లైన్‌లో పొందుపరిచిన డాటాపై నిలదీస్తే పొంతన లేని సమాధానం చెబుతు న్నాడన్నారు. దిక్కున్న చోట చెప్పుకోండంటూ బెదిరించాడని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేసి, నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్, కాటారం మండల కేంద్రాల్లో ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా మహదేవపూర్, కాటారంలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్స్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దూర ప్రాంతాలను నుండి వచ్చే విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఈ రెండు మండల కేంద్రాలకు చెందిన విద్యార్థుల కోసం ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. వెంటనే కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ప్రతిపాదన పంపించినట్టు తెలిపారు.



# రైతుల సూచనల మేరకే రైతు భరోసా...

సొసైటీ చైర్మెన్ కుమార్‌యాదవ్

నవతెలంగాణ-గణపురం

రైతులు సాగు చేస్తూ పంటలు పండిస్తున్న భూములకు సంబంధించి మాత్రమే ప్రభుత్వం రైతు భరోసా అందించాలని మండలంలోని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్ అధ్యక్షతన ప్రాథమిక సహకార సంఘం అత్యవసర సమావేశం జరిగింది. జిల్లా సహకార అధికారి దేవునూరి శైలజ ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సహాయం అందిస్తున్న క్రమంలో రైతులేక అభిప్రాయం కోరుతూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి 165మంది రైతులు హాజరుకాగా 130 మంది రైతులు సాగు చేసే భూములకే రైతు భరోసా అందించాలని సూచన చేశారు. 5ఎకరాల లోపు భూమి కలిగి ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా అందించాలని, 10 ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు అందించాలని అన్నారు. రైతు భరోసాకు బదులుగా రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర పెంచి అందిస్తే సరిపోతుందని రైతులు అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ మాట్లాడుతూ... సమావేశంలో రైతులు వెల్లడించిన అభిప్రాయాలను నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేశబోయిన ఐలయ్య, ఏఈఓ మౌనిక, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రిలీఫ్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, సొసైటీ సీఈవో గండు బిక్షపతి, డైరెక్టర్‌లు గుర్రం సురేష్, రామంచ చంద్రయ్య, నామాల రమేష్,నల్లాని సంపత్ రావు, దుగ్యాల సుధాకర్ రావు, రైతులు సుంకరి సుధాకర్ రెడ్డి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి,గుజ్జ గంగాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

డీఈఓ ముద్దమల్ల రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు ఆసక్తి, అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ ముద్దమల్ల రాజేందర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ యాజమాన్యం లోని ప్రాథమిక. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు అర్హులన్నారు. కనీసం 10 సంవత్సరాల సర్వీస్ కలిగి ఉండాలన్నారు. కాంట్రాక్ట్ టీచర్స్, ప్రైవేటు ట్యూషన్ చెప్పే టీచర్స్ అర్హులు, శిక్షణ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది అర్హులు కాదని వివరించారు. ఎంపిక ప్రక్రియ, విధివిధానాల గురించి నేషనల్ అవార్డ్స్ ఫర్ టీచర్స్ 2023 వెబ్‌సైట్ చూడలని అన్నారు. నేటి నుండి జులై 15 వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. జులై 16 నుండి 25 వరకు జిల్లా , ప్రాంతీయ స్థాయిలో ఎంపిక పూర్తవుతుందని తెలిపారు.hppt//nationalawardsteachers.education.gov.inలో నేటి నుంచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



## పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్‌లో కేటీపీపీ డీఏవీ విద్యార్థినికి ప్రథమ స్థానం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం డీఏవీ పాఠశాల 8వ తరగతి విద్యార్థి నిహారిక జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ లో ప్రథమ స్థానం సాధించింది. తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్-2024 సందర్భంగా జూన్ 29న కాంపిటీషన్ ఫర్ ఎకే క్లబ్ స్టూడెంట్స్ నిర్వహించారు. డీఏవీ పాఠశాల ఎంపికైంది. నిహారికతోపాటు రైటింగ్ కాంపిటీషన్‌లో ద్వితీయ స్థానం సాధించిన చిన్మయిని సోమవారం కేటీపీపీ సీఈ సిద్దయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్, గైడ్ టీచర్ పవన్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## అర్హులందరికి రైతుబంధు అమలు చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి

నవతెలంగాణ-గణపురం

అర్హత కలిగిన ప్రతి రైతుకు రేషన్ కార్డు అందించి రైతుబంధు అమలు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో ఆయన డిమాండ్ చేశారు. బ్యాంకులో క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రైతుబంధు అమలు చేయాలన్నారు. ఆయనవెంట రత్నం రామకృష్ణ ఉన్నారు.



## ఘనంగా గంగాదేవి బోనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం గంగాదేవి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎం అశోక్ దర్శించుకున్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## నేడు ప్రత్యేక సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నేడు(మంగళవారం) జిల్లా సహకార అధికారి ఆధ్వర్యంలో రైతుబంధు విధి విధానాలపై ప్రత్యేక సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు వ్యవసాయ శాఖ అధికారి ఎం ప్రభావతి, వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేంద్ర, రచన, సహకార బ్యాంక్ సీఈ రాజబాబు ప్రకటనలో పేర్కొన్నారు. మండల రైతులు సకాలంలో హాజరై రైతుబంధు పథకంపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.